# కరీంనగర్ వార్త

ఆదివారం 27, నవంబర్ 2022 | 16 పేజీలు


## రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలి

- ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయడమే రాజ్యాంగ లక్ష్యం
- కలెక్టరేట్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



2లో...

## కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు



విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు

వాటినే హోటళ్ళ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వినియోగం

నిల్వ చేసిన మాంసంతో వంటకాలు

దుర్వాసన వెదజల్లుతున్న వంట గదులు

వైన్స్ షాపు పర్మిట్ రూంల్లో జోరుగా కల్తీ

పట్టించుకోని అధికారులు, రోగాల బారిన పడుతున్న జనం

2 లో..

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం విషతుల్యమైనా ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వాటిని ఆరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయించేందుకు తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడంతో విక్రయదారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న పట్టించుకునే వారే కరువుయ్యారు. ప్రతి వస్తువును కల్తీ చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో విక్రయిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలను పనంగా పెడుతున్నారు. ప్రతి గ్రామంలో హోటళ్లు పుట్టగొడులా వెలుస్తున్నప్పటికీ, అందులో తయారు చేసే ఆహా ర పదార్థాలు నాణ్యమైనవా, కావా అని తనిఖీలు చేయాల్సిన ఫుడ్ సెఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం కాదు కదా తనిఖీ చేసిన దాఖాలు కనిపించడం లేదు.



8 లో..

## తూలుతూ.. తోలుతూ

- రెండవసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జైలుకే

సిరిసిల్ల, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొందరు మద్యానికి బానిసవుతున్నారు. కొన్ని పరిస్థితులతో కూడా సంబంధం లేకుండా తన వ్యక్తిగత ఆనందమే ముఖ్యమైనట్లుగా వ్యవహరిస్తూ కుటుంబాన్ని మర్చిపోతున్నారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టు బడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు మరీ ఎక్కువ అవుతున్నాయి. ఇలా పట్టుబడిన వారిని అక్టోబర్‌లో సుమారు 200 మందికిపైగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి స్థానిక న్యాయస్థానంలో సుమారు ప్రతి వ్యక్తి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా కట్టాలి. రెండవసారి తాగి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్షకు గురవడము జరుగుతుంది.

## కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

మానేరు రివర్ ఫ్రంట్ పనులను పరిశీలించిన మంత్రి

మంత్రి గంగుల కమలాకర్

2వ పేజీలో...



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను డిసెంబర్ 31లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం టూరిజం శాఖ ఎండి, ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ మురళీధర్‌రావు, ఎస్ఆర్ఎస్పి సీఈ, నగర మేయర్ సునీల్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ లతో కలిసి మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకే తలమానికంగా నిలువునున్న కేబుల్ బ్రిడ్జి,మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణ పనులను అత్యాదునిక హంగులతో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

## రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి

జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయాలి

జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ రిజిస్ట్రేషన్‌లు పెంచాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** తీవ్ర రక్త హీనతతో బాధపడుతున్న విద్యార్థులను రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) బృంద సభ్యులు స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వెంటనే జిల్లా ఆసుపత్రి లేదా ఏరియా ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.

# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు

**మొదటి పేజీ తరువాయి...**

కోనరావుపేట మండలంలో మూడు వైన్స్ షాపుల వద్ద పర్మిట్ రూం పేరిట నిర్వహిస్తున్న హోటళ్లలో ఎలాంటి నాణ్యమైనా పదార్థాలను విక్రయించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.వాటిని ఒక్కసారి కూడా అధికారులు తనిఖీలు చేసిన దఖాలాలు కనిపించలేదని స్థానియకులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా గ్రామాల్లో సైతం ఆర్డర్ల పై మటన్, చికెన్ వంటకాలు చేసి విక్రయిస్తున్నారు. వారు కూడా నాణ్యమైన నూనె, పిండితో పాటు వంటకు ఉపయోగపడే వస్తువులు నాణ్యత లేని వాడుతున్నారు.మటన్,చికెన్ అమ్మకం సమయంలో జీవాల ఆరోగ్యవంతంగా ఉన్నాయా లేదా అని పశు సంవర్థకశాఖ వైద్యులు పరిశీలించిన తర్వాతనే వాటి అమ్మకాలు చేపట్టాలి.కొందరు అవేమి పట్టించుకోకుండా ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడుతున్నారు. హోటళ్లు, మిర్చి బండ్లు,ఫాస్ట్‌ఫుడ్, బేకరి,గప్‌చుప్ బండ్ల వరకు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. రోజంతా వినియోగించిన నూనె చల్లారిన తర్వాత తిరిగి వాడరాదనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు.పలు మిర్చి దుకాణాలు,పాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వహకుల తీరుతో ఆరోగ్యం దెబ్బతింటుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు.నిర్వహకులు నాణ్యత ప్రామాణాలు పాటించకుండానే తినుబండారాల విక్రయాలు జరుపుతున్నారు.మిగిలిన మాంసం,చికెన్ ఇతర తినుపదార్థాలను డీఫ్రిజ్‌లో నిల్వచేస్తూ, మరుసటిరోజు యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రంగులను కలుపుతూ క్యాన్సర్,గుండె జబ్బులు వంటి ప్రాణాంతకమైనా రోగాలకు కారణమవుతున్నారు. కొంత మంది యజమానుల ట్రేడ్,ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌లు లేకుండానే హోటళ్లను నిడిపిస్తున్నారు.మాంసం విక్రయాలు చేసే వారితో బేరం కుదర్చుకుని నిల్వ ఉంచిన మాంసాన్ని తక్కువ ధరకు తీసుకవచ్చి వంటకాలు చేస్తునట్లు ఆరోపణలు ఉన్నాయి.హోటళ్లలో శుభ్రత పరిస్థితి అధ్వానంగా తయారైంది. టేబుళ్లు క్లీన్ చేసే సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్లేట్లు, గ్లాసులను రెండు బకెట్లలో ముంచేసి శుభ్రం చేయడంతోనే పని కానిచ్చేస్తున్నారు. పరిశుభ్రత పై అనేక హోటళ్లలో చిన్నపాటి గోడవలు కూడా జరుగుతున్నాయి.ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి ర్యాండమ్‌గా నమూనాలు తీసి, టీపోడి నుంచి పాల వరకు ఇలా ప్రతి ఒక్కదాని పైనా నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం, తనిఖీలు చేయడం చేపట్టాలి. ఈ క్రమంలో నెలకు కనీసం 12 నమునాలను తీసి ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరికి పంపించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వచ్చిన నివేధిక ఆధారంగా చర్యలు తీసకోవాల్సి ఉంటుంది. కానీ మండలంలో అలాంటి తనిఖీలు అధికారులు చేసిన దఖాలాలు కనిపించడం లేదు.వినియోగారులను మోసాల భారీ నుంచి రక్షిస్తూ, వారిలో చైతన్యం నింపేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలు ప్రస్తుతం నిర్వీర్యమయ్యాయి. ఈ సంఘాల సభ్యులు కల్తీలు,మోసాలను అరికట్టేందుకు మూడు నెలలకొసారి అధికారులతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలి. అధికారుల నిఘా కొరవడి, వీటి ఏర్పాటును సైతం పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా మండలంలో అధికారులు తనిఖీలు చేపట్టి, కల్తీ వ్యాపారాని అడ్డుకట్టు వేయాలనీ స్థానికులు కోరుతున్నారు.

# కేబుల్ బిడ్జి అప్రోచ్ పనులు త్వరగా పూర్తి చేయాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పటికే ఒకటిన్నర కిలో మీటర్ మేర భూ సేకరణ పనులు పూర్తి చేయడం జరిగిందని, అవసరమైతే మరింత భూ సేకరణ చేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. హైదరాబాద్ తర్వాత కరీంనగర్ నగరాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటమన్నారు.కేబుల్ బిడ్జి పనులు నిర్మాణ పనులు పూర్తయి ప్రస్తుతం అప్రోచ్ రోడ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని డిసెంబర్ 31,2022 లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తమన్నారు. కరీంనగర్‌ను ప్రపంచ చిత్రపటంలో ప్రముఖంగా నిలిపెందుకు చేపట్టిని మానేర్ రివర్ ఫ్రంట్ పనులను డిసెంబర్ 2023 లోపు పూర్తి చేయాలని అదికారులకు ఆదేశించారు. ఎల్ఎండి పై గుజరాత్ లోని సబర్మతి రివర్ ఫ్రంట్ తరహాలో మరింత ఆధునికతను జోడించి మానేర్ రివర్ ఫ్రంట్‌ను నిర్మిస్తున్నమన్నారు. కరీంనగర్ ప్రజలు విహారయాత్ర పేరుతో ఇతర ప్రాంతలకు వెల్లకుండా వారే ఇక్కడికి వచ్చేలా నగరాన్ని పర్యటక క్షేంత్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇరిగేషన్,పర్యటక,ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎస్ఆర్ఎస్పి ఈఈ సాంభశివరావు,ఆర్డివో ఆనంద్ కుమార్,ఇరిగేషన్ అధికారులు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

మోడరేట్ లక్షణాలతో బాధపడుతున్న వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా చికిత్స అందేలా చూడలన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ పథకాలపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బర్త్ ప్లానింగ్‌పై వైద్యాదికారులు ప్రత్యేక పోకస్ పెట్టి అన్ని కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా చూడాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సాదారణ ప్రసవాలు పెంచేందుకు తొలి కాన్పులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్రమం తప్పకుండ పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం ఒక్క స్టాప్ నర్స్ అయిన ఉండేలా చూడాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి స్థాయిలో క్షయ వ్యాధి (టిబి) నిర్మూలనే లక్ష్యంగా నిర్దేశించికుని టిబి పరీక్షలు విరివిగా చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా చేయాల్సిన స్ఫుటం పరీక్షల లక్ష్యాలను నిర్ధేశించుకుని సకాలంలో పూర్తి చేయలన్నారు. తక్కువ పరీక్షలు జరుగుతున్న చోట వెంటనే క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. టిబి వ్యాధి బారీన పడిన వారికి ప్రభుత్వం నిక్షయ్ పోషణ యోజన కింద అందించే ఆర్థిక సహాయాన్ని వ్యాది బాదితులందరికి అందేలా చేయలన్నారు. ఇప్పటికే ఎన్క్వాష్ గుర్తింపు కోసం బృంద పరిశీలన కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తి అయినందున త్వరలో బృంద పరిశీలన అంబేద్కర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొదురుపాక పిహెచ్‌సి లలో కూడ జరగనున్న దృష్ట్యా పెండింగ్ పనులన్నీ పూరినత చేసి పరిశీలనకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే రెండో దశలో లింగన్నపేట, నేరెళ్ళ, బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్ఓఎఎస్ గుర్తింపు కోసం చేపట్టాల్సిన పనులకు సంబందించి నిధులు మంజూరైనందున ఆ దిశగా పనులను గుర్తించి సంక్రాంతి వరకు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆసుపత్రులలో ఏమైనా మెడిసిన్ కొరత ఉన్న, వేతనాలు పెండింగ్ బకాయిలు ఉంటే చెప్పాలని తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన



రెండు ఎకరాల స్థలం లేకపోవడం వల్ల నిర్మాణ పనులు ప్రారంబించ లేకపోతున్నామని వైద్యాధికారులు సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తేగా వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ జయంత్‌తో మాట్లాడారు. సాద్యమైనంత త్వరగా రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆసుపత్రి నిర్మాణం కోసం గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించి ఆసుపత్రులను బలోపేతం చేసే దిశగా వైద్యాధికారులు కృషి చేయలన్నారు. జిల్లా ఆసుప్రతితో పాటు వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ప్రతిరోజు అడ్మిషన్ల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నప్పటికి ఆ మేరకు ఆరోగ్య శ్రీ కింద కేసుల నమోద కావడం లేదని అందుకు కారణాలు ఏంటని కలెక్టర్ వైద్యాధికారులను అడిగారు. ఆరోగ్య శ్రీ కింద కేసులు పెరిగి చికిత్స అందిసేనత సంబందిత ఆసుపత్రులకు ఆదాయం పెరుగుతుందని దీంతో మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు నిదులను వెచ్చించే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు, జిల్లా డిప్యూటి వైద్యాధికారులు డాక్టర్ శ్రీరాములు, రజిత, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలి

**మొదటి పేజీ తరువాయి...**

**- ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయడమే రాజ్యాంగ లక్ష్యం**

**- కలెక్టరేట్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కాపాడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని కలెక్టరేట్‌లో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవి రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యత వివరించి అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు.రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల,మత,జాతి,వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, వివిధ అధికారులు పాల్గొన్నారు.



# త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి

**రైతులు సహకరిస్తే ఆరునెలల్లో చెరువులు మత్తడిపోసేలా చర్యలు**

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, నవంబరు26 ప్రభాతవార్త :**

దేవాదుల కాల్వల నర్మాణంకోసం రైతులు సహకరిస్తే భూసేకరణ పూర్తిచేసి త్వరలోనే చెరువులన్నీ మత్తడి పోసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని బిక్యానాయక్ పెద్దతండా (మల్లంపల్లి) గ్రామంలో జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతిపై రైతులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని పాలకుర్తి, పెద్దవంగర,రాయపర్తి మండలాల్లో దేవాదుల కాల్వలు తవ్వడానికి భూసేకరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. కొడాపుంరలో 136మంది రైతులు49ఎకరాలు, వావిలలో 98రైతులు 83ఎకరాలు, మల్లంపల్లిలో 93మంది రైతులు 69ఎకరాలు, గంట్లకుంటలో 51మందిరైతులు 10ఎకరాలు, పోచంపల్లిలో 102మంది రైతులు 20ఎకరాలు, రేగులలో 54మంది రైతులు 36ఎకరాల వనయవసాయ భూమిని భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. దేవాదుల ప్రాజెక్టుకోసం భూమిని సేకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర మాత్రమే ఇస్తుందని అన్నారు. ఈ నియోజకవర్గంలో వ్యవసాయ భూములన్నీ పచ్చని పంటలతో కళకళలాడేందుకు సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ఎన్నికల ముందు నియోజకవర్గంలోని చెరువులన్నింటిని గోదావరి జలాలతోనింపుతానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. 20ఏళ్ల క్రితం పాలకుర్తి, చెన్నూరు, ఉప్పుగల్లు రిజర్వాయర్ల నిర్మాణంకోసం టెండర్లు వేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే పనుల్లోజాప్యం జరిగిందని గుర్తుచేశారు. ఐతే గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పనుల్లో జాప్యంజరిగిందని అన్నారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి 21కిలోమీటర్లకు గాను ఇంకా నాలుగు కిలోమీటర్లు దూరం వరకు కాల్వల నిర్మాణంకోసం రైతులు భూసేకరణ చేయనున్నట్లు తెలిపారు. దీనికి రైతులు సహకరిస్తే త్వరితగతిన పనులుపూర్తి చేసి నీరు రప్పించి చెరువులు పింపుతానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆరన వ్యవసాయ భూములు పచ్చని పంటలతో సస్యశ్యామలంగా మారాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, దేవాదుల ఎస్ఈ సుధాకర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, తొర్రూరు ఆర్డీవోలు కృష్ణవేణి, రమేష్, సీతారాంనాయక్, సర్పంచ్ వాలునాయక్, జడ్పీటీసీ శ్రీనివాసరావు, డీఈ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు నవీన్, మాజీ జడ్పీటీసీ పార్వతి వాసునాయక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై ప్రతి పౌరుడు గర్వపడాలి




**మల్యాల, ప్రభాత వార్త:**

మన రాజ్యాంగం ఫలితంగానే మన దేశం ఎంతో గొప్పగా ప్రజాస్వామ్య విలువలతో ఇతర దేశాల కంటే మిన్నగా నిలస్తుందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, లక్ష్యాలను సాధనగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు న్యాయవాదులు, ప్రముఖులు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటి చైర్మన్ గోడిసెల రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ, ఇతర దేశాల రాజ్యాంగాలను చదివి వాటిని క్రోడీకరంచి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించారని, అలాగే మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ నిర్మితమైందని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, లక్ష్యాలను సాధనకై ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవ రెడ్డి, గవర్నమెంట్ జిల్లా లీడర్ నాగారం అంజయ్య, విశ్రాంత జిల్లా న్యాయ మూర్తి నియమా నారాయణ, జిల్లా సెషన్స్ జడ్జీ భాస్కర రావు, మొదటి జడ్జి మారుతి దేవి, భువన గిరి ఆర్‌డివో భూపాల్ రెడ్డి, ఆడిషనల్ సివిల్ జడ్జీ కవిత, డిప్యూటి కమీషనర్ నారాయణ రెడ్డి, హైకోర్టు న్యాయవాది రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల స్వాగతోత్సవాలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**



అల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పిజి కళాశాల నూతన విద్యార్థులకోసం స్వాగతోత్సవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ వి.రవిందర్‌రెడ్డి తెలిపారు.శనివారం రేకుర్తి రాజశ్రీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన స్వాగతోత్సవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాతవాహన యూనివర్సిటి విసి సంకశాల మల్లేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా విసి మల్లేషం మాట్లాడుతూ మహిళ సాధికారత ప్రాముఖ్యతను వివరించారు.కళాశాల స్థాయి నుంచి ఉద్యోగాల సాధన వరకు మహిళలకు ఉన్న రిజర్వేషన్లు ఉపయోగించుకోవలన్నారు.ప్రతి రంగంలో మహిళలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసెందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని తెలిపారు.నిర్దిష్టమైన లక్ష్యంతో,సరైన ప్రణాళికతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు.విద్యార్థినిలు డాన్సులు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్,టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



పలు చట్టాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని, వరకట్న దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరకట్న వ్యతిరేక దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జీ ప్రియాంక మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఏదైన సమస్య వచ్చినప్పుడు డయల్ 100కు ఫోన్ చేయడం లేదా వారి దగ్గరలో గల లీగల్ సర్వీసెస్ సెల్‌ను సంప్రదించడం చేస్తే న్యాయ సహాయం దొరుకుతుందని అన్నారు. వరకట్నం తీసుకోవడం ఇవ్వడం ప్రతి ఇంటి నుంచి అరికట్టడం మొదలైతే సమాజంలో మార్పు రావడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పాజిటీవ్ దృక్పథంతో ఆలోచించి మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ప్రియాంక ను కళాశాల ప్రిన్సిపాల బండారి కమలాకర్, మహిళా అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి "బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2022" అవార్డు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**




తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రధానం చేసినటువంటి "బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2022" అవార్డు పొందడం చాలా సంతోషంగా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.విద్యాసంస్థల ఆరంభం నాటి నుంచి అన్ని రంగాల్లో అల్ఫోర్స్ అగ్రగామిగా నిలిచిందని,కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉత్తమ విద్యాను అందిస్తుందన్నారు.ఈ సంవత్సరం గణనీయంగా ఏమ్స్,ఐఐఎమ్,ఐఐటి,ఎన్ఐటిలో ఖ్యాతీ ఘడించిన మెడికల్ కళాశాలల్లో అల్ఫోర్స్ విద్యార్థులు సీట్లు పొందడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు.గత 38 సంవత్సరాలుగా విద్యారంగంలో విశేష సేవలు అందించానని,ప్రపంచ ప్రమాణలకు ఏమాత్రం తీసిపోకుండా విద్యా భోదన అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డికి విద్యాసంస్థల టీచర్లు,ఉపాధ్యాయ సంఘల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు,విద్యార్థులు శుభకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## పంటకోత ప్రయోగాన్ని పర్యవేక్షించిన డిఈఎస్ దయానంద్

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**



ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి గ్రామంలో గల పాశం సతీష్ అనే రైతు పొలంలో శనివారం పంటకోత ప్రయోగాన్ని మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పంటకోత ప్రయోగంను పర్యవేక్షించడానికి దయానంద్ డైరెక్టర్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాట్స్ దయానంద్, ఏ.డి వెంకటరమణ, కరీంనగర్ సి.పి.ఓ కొమురయ్య, మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత, సెక్రటరేట్ సంబంధిత శాఖ నుండి ఉన్నతాధికారులు, అలాగే కరీంనగర్ జిల్లా నుండి ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో పర్యవేక్షించారు. బిపిటి 5204 వెరైటీ వేసిన రైతు మడిలో ఎటు 5 మీటర్లు ఉండే ఒక ప్లాటు తీసుకొని (పావుగుంట) పొలాన్ని కట్‌చేసి దిగుబడిని గమనిస్తే 7కిలోల 280 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా ఎరుపు రంగు దినోత్సవ వేడుకలు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శనివారం ఎరుపు రంగు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఎరుపు రంగు డ్రెస్సులతో రెడ్ కలర్ చాట్, రెడ్ కలర్ ఫ్రూట్స్, రెడ్ కలర్‌లో ఉన్నటువంటి వెజిటేబుల్స్‌ను విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాలకు తీసుకు వచ్చి ప్రదర్శించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక, రాజమణి, శారద, కీర్తన, సుమలత, హరిత, పోషకులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో అంబ్కేర్ చౌరస్తాలో, ఎంపిడివో కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రకారం అందరము నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, ఎంపిడివో పుల్లయ్య, ఎపివో వేణు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు అరెల్లి లక్ష్మీరాజం, మండల అధ్యక్షులు పొనగంటి రాజయ్య, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఈరెల్లి శంకర్, నాయకులు బొమ్మెన స్వామి, శ్రీరాం కర్ణాకర్, ఉప్పులేటి నరేష్, దీకొండ మహేంధర్, బత్తుల ప్రదీప్, జేరిపోతుల శ్రీనివాస్, అంజయ్య, సుమన్, సురేష్, అంజిబాబు, సంజీవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండల కేంద్రానికి చెందిన పొట్లపెల్లి జగదీశ్వర్ రావు (49) అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం పురుగుల మందు త్రాగగా కుటుంభ సభ్యులు గమనించి ఆసుపత్రి తరలించిగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు. ఆనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు త్రాగినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాజ్యంగ దినోత్సవ వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నడిపించే రాజ్యాంగం ఆమోదించి 73 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం ఎలిగేడు దూళికట్ట గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం తీసుకుని ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ అంబేద్కర్ కృషిని బహుజనులు స్మరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవ్వంపల్లి దుర్గయ్య,జల్లి రమేష్,నేతరిపోచయ్య,మండిగ రాజనర్సయ్య,కవ్వంపల్లి నారాయణ,కవ్వంపల్లి బాపయ్య,ధూళికట్ట సర్పంచి కావేరి,కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్,ఎంపీటీసీ ఇరుగురాల సావిత్రమ్మ,మాజీ సర్పంచ్ పరుశురాములుగౌడ్,నరసయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్,నర్నేని సుధాకర్‌రావు,కనకయ్య, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఈనెల 26,27న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమము

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఈనెల 26,27న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ టి.మాధవి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ రెండు రోజులు ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గల పోలీంగ్ స్టేషన్‌లలో బూత్‌లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని కావున 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు, పాత ఓటరు కార్డులో మార్పులు చేర్పులు చేసుకొదలచిన వారు బూత్ స్థాయి అధికారుల వద్దకు నేరుగా వెళ్ళి సంబంధిత వివరాలను నమోదు చేసుకోగలరని మండల తహసీల్దార్ కోరుచున్నారు.

# పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఈ దేశ పౌరులుగా మహానీయుడు బాబా సాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్‌కు కృతజ్ఞతలు తెలిపే తరుణం ఇదేనని, అలాంటి అవకాశం భారత నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ అన్నారు. పట్టణంలోని సి.ప్రభాకర్ గ్రంథాలయంలో అధ్యక్షులు చెన్న విశ్వనాథం అధ్యక్షతన జరిగిన భారతరాజ్యాంగ దినోత్సవ సదస్సు సందర్భంగా ఆయన మాట్లాడతూ అంబేడ్కర్ రాజ్యాంగ ద్వారా కల్పించిన ఫలాలను ప్రజలకు అందుండా మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈనెల 28, 29వ తేదీల్లో జంతర్ మంతర్ వద్ద ప్రజాసంఘాల జేఏసీ, అంబేడ్కర్ యువజన సంఘ జాతీయ అధ్యక్షుడు గజ్జెల కాంతం అధ్యక్షతన మహాధర్నా ఏర్పాటు చేశామన్నారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, న్యాయవాది వొటారికారి శ్రీనివాస్, ఎఐటీయూసీ నాయకులు సుతారి రాములు, ఎండి.సనావొద్దీన్, చింత భూమేష్, మోసిన్, రాజేంద్రప్రసాద్, భూమయ్య, రాధక్క, నరేష్, రాజయ్య, పెద్ద దేవయ్య, నగేష్, రాజయ్య, సత్యం, తిరుపతిగౌడ్, చాంద్, సలీం, ప్రొసెసర్లు సాకారం, సుజిత్‌సింగ్, లక్ష్మీ, శ్రీదేవి, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు అరుణకుమరి, సురేష్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : మండలంలోని విస్‌డమ్ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాహన చట ం, ఫోక్స్ యాక్ట్, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు గూర్చి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి నడుచుకోవాలన్నారు. ఈ కార ్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మేడిపల్లి/భీమారంలో...**

భీమారం : మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జున్, ఉప సర్పంచ్ రాజు, కార్యదర్శి తలారి సుమన్, సంఘ సభ్యులు నర్సయ్య, సుమన్, లక్ష్మణ్, రాజేందర్, చిన్ననర్సయ్య, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ భూమిని పరిరక్షించాలి

**: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**ఆక్రమణకు గురైన భూమి పరిశీలన**

**రాయికల్, ప్రభాతవార్త**



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలోని మోడల్ స్కూల్ భూమి ఆక్రమణకు గురైందని అట్టి భూమిని పరిక్షించాలని పట్టభద్రు ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆక్రమణ గురైన భూమిని, లైబ్రరీని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల భూమి కాపాడేందుకు ప్రయత్నం చేస్తే తమకు నోటీసులు పంపించారని ప్రిన్సిపాల్, సిబ్బంది ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కబ్జా చేసుకోవడంతో పాటూ మోడల్ స్కూల్ భూమిని సైతం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలు చేపట్టి ప్రభుత్వ భూమి హద్దు రాళ్ల ఏర్పాటుచేసి మోడల్ స్కూల్‌ను పరిరక్షించాలన్నారు. కోర్టు కేసులో ఉన్న 19గుంటల భూమి మినహా, మిగిలిన భూమిని భవిషత్తు అవసరాల కోసం మోడల్ స్కూల్‌కు అప్పగించాలన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న వారి నుండి భూమి స్వాధీనం చేసుకోవాలని, ఈ మేరకు తహశీల్దార్‌కు జీవన్‌రెడ్డి లేఖ రాశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఆవరణలో గ్రామీణ క్రీడ ప్రాంగణం పరిశీలన

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఆవరణలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను ఎంపిడివో జి.సత్తయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ సిఎం కేసీఆర్ క్రీడలలో రాణించాలని దృఢ సంకల్పంతో గ్రామ గ్రామాన తెలంగాణ గ్రామీణ క్రీడ ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి ఈ క్రీడా ప్రాంగణం ఎంతో ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజిద్, ఏపివో డి. కొమురయ్య, ప్రిన్సిపాల్ ఎండి. జావిద్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, టిప జనార్ధన్, శ్వేత, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన "రామకృష్ణ" స్వాగతోత్సవ వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల "ఉడాన్" స్వాగతోత్సవ వేడుకలు స్థానిక పిబి.గార్డెన్‌లో ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్స్ చైర్మెన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆదర్శంగా నిలువాలన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియఅంజయ్యగౌడ్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ.బారీ, రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సకినాల రాజు, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిఎంఎస్ శిక్షణ తరగతుల్లో ఆర్జీ3 నాయకులు

**రామగిరి, నవంబర్26, ప్రభాతవార్త**



సింగరేణి కోల్‌మైన్ కార్మిక సంఘ్,బిఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ తరగతుల్లో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు ఆరుకాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఏరియాలోని నాయకులు పాల్గొన్ని విజయవంతం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం సింగరేణి సంస్థ ఆర్జీ2 ఏరియాలోని యైటింక్లైన్‌లో కాలనీ సిఈఆర్ క్లబ్ ముందు బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పర్యవేక్షణలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆర్జీ3 ఏరియాలోని నాయకులు పాల్గొన్ని శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా హాజరైనా కేంద్ర బొగ్గు గనుల సెక్టార్ ఇంచార్జీ (జెబిసిసిఐ మెంబర్) కొత్తకాపు లక్ష్మారెడ్డి, అఖిల భారత ఖాదన్ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి, బిఎంఎస్ రాష్ట్ర ఇంచార్జీ మండ రమాకాంత్‌లు పేర్కొన్న సూచనలను నాయకులు ప్రసంగాలను విన్నారు.

**కోరుట్ల వార్త**

## అంబేడ్కర్ దూరదృష్టితోనే తెలంగాణ ప్రజల కల నెరవేరింది

**: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**రాయికల్, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ దూరదృష్టితోనే తెలంగాణ ప్రజల కల నెరవేరిందని ఎమె ్మల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగ రచనలో భారతదేశం ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక దేశంగా వెలుగొందుతుందని, బలహీన వర్గాల బతుకుల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి అంబేడ్కరన్నారు. నిరుపేద వర్గాల సమానమైన అవకాశాలు పొందేందుకు, అభివృద్ధి చెందేందుకు అంబేడ్కర్ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బలహీన వర్గాల ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనభ్యస్తుంటే, ఆర్థికస్థోమత కలిగిన వారు మాత్రం కార్పోరేట్‌పాఠశాలల్లో మరింత మెరుగైన విద్య అందిస్తుండడంలో ప్రజల మధ్య మరింత అంతరం పెరుగుతందన్నారు. నిరుపేద వర్గాలకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌళిక వసతులు, మౌళిక వసతులు కొరవడి, మెరుగైన వైద్యం అందగా ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో ఉచితంగా అన్నివర్గాల ప్రజలకు వైద్యం అందితే సీయం సహాయ నిధి, ఆరోగ్యశ్రీ అవసరం లేదన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగం అందించిన హక్కుల సాధనకు రాజకీయాలకతీతంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్‌డివో హరిసింగ్

**- ఓటర్ నమోదు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి**

**- ఆర్‌డివో హరిసింగ్, తహశీల్దార్ బండి రాజేశ్వరి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



నూతన ఓటర్ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని హుజురాబాద్ ఆర్‌డివో హరిసింగ్, తహశీల్దార్ బండి రాజేశ్వరి అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రభుత్వ బాలికల బాలుర పాఠశాలలో నూతన ఓటర్ కార్యక్రమాన్ని జమ్మికుంట తహశీల్దార్ బండి రాజేశ్వరితో కలిసి హుజురాబాద్ ఆర్‌డివో హరిసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక వ్యక్తి ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని వారు అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రతి ఓటు విలువైనదని కాబట్టి అశ్రద్ధ చేయకుండా 2023 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్క యువతి, యువకులు ఓటర్‌గా నమోదు చేసుకుని వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే విధంగా సిద్ధంగా ఉండాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్‌డివో హరిసింగ్, తహశీల్దార్ బండి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, డిప్యూటి తహశీల్దార్ సమ్మయ్య, జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి, సంతోష్, బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అందరికి స్వేచ్ఛ

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్,మానిటరింగ్ సభ్యులు రాజుకుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

ప్రపంచ దేశాల్లోని రాజ్యాంగాలను అధ్యయనం చేసిన అంబేద్కర్ భారతావనికి అనుకూలమైన రాజ్యాంగాన్ని రచించాడని అందుకే ప్రజలందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్,మానిటరింగ్ సభ్యులు రాజుకుమార్ అన్నారు.శనివారం భారత రాజ్యాంగం దినోత్సవాన్ని స్థానిక తహశీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల స్వతంత్ర్య పోరాట ఫలితంగా సిద్ధించిన



స్వాతంత్ర్యానికి న్యాయం చేసేందుకు అంబేద్కర్ సిద్ధమయ్యాడన్నారు.రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్‌గా అంబేద్కర్ ప్రపంచంలో వివిధ దేశాల రాజ్యాంగాలను అద్యయనం చేసిన అంబేద్కర్ దేశానికి దశదిశా నిర్దేశం చేసేలా భారత రాజ్యాంగాన్ని లిఖించాడన్నారు.రేండేళ్ల 11 నెలల 18 రోజులపాటు శ్రమించిన రాజ్యాంగ రచన కమిటీ భిన్నత్వంలో ఏకత్వాన్ని దేశంలోని ప్రజాస్వా మ్యాన్ని నిలిపేందుకు ప్రజలకు ఓటు హక్కు అనే ఆయు ధాన్ని కల్పించాడని రాజు కుమార్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. ఇందులో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కారంగుల వసంతరావు, సీనియర్ నాయకులు బొల్లం విజయ్, బండ శంకర్,కొంగర పవన్‌బాబు, బండ భాస్కర్‌రెడ్డి, మూసి పట్ల లక్ష్మినారాయణ, మ్యాధరి శ్రీహరి, బోనగిరి మల్లారెడ్డి,బొల్లి శేఖర్, దుమాల గంగాధర్, గజ్జెల రాజు, ఏనుగందుల మోహన్, రాజేష్, ప్రవీణ్,ముదిగం రాజేంధర్,డాన్ శ్రీను, రాజేష్, ముత్యం, బిరుదుల గంగారాం, భూమయ్య, మల్లేష్,రాము, సతీష్,దీవక్,మహిళ నాయకురాళ్లు,చందు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కృషితోనే భారత రాజ్యాంగం

## పట్టణ బిజెపి దళితమోర్చా అధ్యక్షులు నక్క జీవన్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఎందరో స్వాతంత్ర్య పోరాటాల ఫలితంగా భారతావనికి కరదీపిక లాంటి రాజ్యాంగం లభించిందని పట్టణ దళితమోర్చా అధ్యక్షులు నక్క జీవన్ అన్నారు.శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీనగర్‌లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జీవన్ మాట్లా డుతూ కోట్లాది మంది దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వాతంత్ర్య అనంతరం అనేక దేశాల రాజ్యాంగాలను చదివి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడ న్నారు. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన ,పీడనకు గురైన వర్గాలన్నింటికి అనుగుణంగా రాజ్యాంగం రచించడం అంబేద్కర్‌కు కష్టమైన రెండేళ్ల శ్రమతో అద్భుత భారత రాజ్యాంగం రచించాడని కొనియాడారు.భిన్నత్వంలో సమ్మేళతమైన దేశానికి రాజ్యాంగం రూపొందించడంలో అంబేద్కర్ ఎంతో శ్రమించాడని నక్క జీవన్ కొనియాడారు. ఆయన వెంట ఉపాధ్యాక్షులు కంట జస్వంత్,హరికిరణ్, చంద్రశేఖర్,నక్క వినీత్,రాహుల్,స్వామి,నక్క లక్ష్మణ్,12 వార్డు యూత్ సభ్యులు ఉన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ టాస్క్‌ఫోర్స్‌తో ఉపాధ్యాయులను గందరగోళంలోకి నెట్టవద్దు

## టిఆర్‌టిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు తుంగూరి సురేష్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రస్తుత తరుణంలో ఎఫ్ఎల్ఎన్ టాస్క్ ఫోర్స్ కమిటీల పేరుతో వరుస తనిఖీల పేరుతో ఉపాధ్యా యులను పాఠాలు బోధించలేని పరిస్థితి కల్పిస్తూ అనవసరమైన ఆందోళనకు గురి చేయవద్దని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ విద్యాధికారులను కోరారు.శనివారం రోజు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలలు గ్రాంట్లు విడుదల చేయకుండా మౌలిక సదు పాయాలు కల్పించకుండా టాస్క్‌ఫోర్స్ కమిటీలతో విద్యావ్యవస్థను అగమ్య గోచరానికి గురిచేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా ఉపాధ్యాయులు పదో న్నతులు బదిలీలు చేపట్టని కారణంగా అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కనీసం పాఠశాలలకు ఖాళీ ఉపా ధ్యాయ స్థానంలో విద్యా వాలంటీర్లను కూడా నియ మించలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయ విద్యా రంగంగా పరిరక్షణకు ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యా యుని కేటాయించాలని కోరారు.స్కావెంజర్ లేని కారణంగా పాఠశాల పరిశుభ్రత లోపిస్తుందని వెంటనే వారి




నియామకం చేపట్టాలన్నారు. కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులకు సెలవుల విని యోగంలో సీలింగ్ విధానాన్ని తొల గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాయిని విజయనాందరావు, రాష్ట్ర కార్యదర్శి బీమా పవన్‌కుమార్,నాయకులు సమియూద్దిన్, కర్ణాకర్, తిరుపతి, సునీల్,జలేంధర్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

## ఫ్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని జగిత్యాల ప్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అన్నారు.శనివారం జగిత్యాల రూరల్ మండలం బాలపల్లి,హనుమాజిపేట గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్యాక్స్ చైర్మన్ పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు వారి యొక్క వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని,రైతులు తాలు,తప్ప లేకుండా ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రప రచుకొని కనీస మద్దతు ధరను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఈఓ గాజెంగి వేణు,డైరెక్టర్ బెతి రాజవ్వ,లక్ష్మారెడ్డి,సర్పంచ్‌లు భూపతిరెడ్డి, దామోదర్, సిబ్బంది మల్లేషం, రమేష్,మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయుటకు కృషి

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండాను మండలాధ్యక్షుడు ఎండి సాదుల, గ్రామ నాయకుడు కాకర మాధవరెడ్డి, నియోజకవర్గ ప్రోగ్రాం కమిటి కన్వీనర్ మానుక ప్రవీన్‌ల ఆధ్వరయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిని గ్రామ స్థాయిలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ఆధికారంలోకి రావడానికి శాయశక్తుల ప్రయత్నిస్తామని తెలిపారు. తెలంగాణలో దొరల పాలన కొనసాగుతుందని,దొరల పాలనకు కోరుట్ల నుండే అంతం పలుకుతామని ఇందుకు మల్లాపూర్‌నే నాందిగా తీసుకుంటామన్నారు. టిడిపి నాయకులు పోతని సత్యం, శ్రీనివాస్, కట్కం మహదేవ్, గణేష్, రాజశేఖర్, రాజేష్, ఉదయ్‌లు పాల్గొన్నారు.

# దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు

## - ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



దళిత బంధు ప్రవేశపెట్టి సిఎం కేసీఆర్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల స్వప్న రాజు దంపతులకు దళిత బంధుపథకం ద్వారా ఎంపిక చేసుకున్న షిఫ్ట్ డిజైర్ కారును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... 75 సంవత్సరాల పాలనలో దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకపడ్డారని అప్పటి ఉద్యమ నాయకుడు సిఎం కేసీఆర్ దళిత కుటుంబాల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో దళిత బంధు పథకం ప్రవేశ పెట్టి నియోజకవర్గంలోని 20వేల దళిత కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చాలని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఎంపిక చేస్తున్న వ్యాపారాలు, స్థాపించుకున్న వాహనాలు, కొనుగోలు చేసుకున్న లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, సిఎం కేసీఆర్ దళిత సమాజం మొత్తం రుణపడి ఉంటారని వారి ఆశీర్వాదం ఎల్లవేళలా దళిత కుటుంబాలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు), ఆకినపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళులు

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో ముంబై ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమర జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మునుగంటి రాజు, నగర్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ రాజన్నల సాగర్, నగర సంయుక్త కార్యదర్శులు జాప కుమార్, పిట్టల శ్రీనివాస్, కార్యకర్త కొలిపాక త్రినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు ప్లాస్టిక్ వాడితే జరిమాన తప్పదు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వ్యాపారులు ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదని మున్సిపల్ అధికారులు వ్యాపారులకు సూచించారు. జమ్మికుంట పట్టణంలో శుక్రవారం మున్సిపల్ అధికారులు మేదరివాడ, మెయిన్ రోడ్ కొండూరు కాంప్లెక్స్‌లో ఏరియాలలో తనిఖీలు చేశారు. పండ్ల వ్యాపారులు, మటన్ షాపులు, హోల్‌సెల్ దుకాణలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్న దుకాణాలలో తనిఖీలు చేసి 5వేల రూపాయల జరిమానా విధించారు. ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ రహిత జమ్మికుంటగా మార్పుటకు భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎలుగం శ్రీకాంత్, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# డివిజన్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, ఇబ్రహీం పట్నం, మల్లాపూర్ మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో భారత రాజ్యాంగ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణలు భారత రాజ్యాంగ కర్త డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్ నివాస ఆవరణలో బిజెపి శ్రేణులు డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ వినోద్‌కుమార్ మాట్లాడుతూ డా.బిఆర్.అంబేద్కర్ రచించిన ప్రతి ఒక్కరూ రాజ్యాంగం చదివి హక్కుల గురించి తెలుసుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమానహక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కలిగించిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ సిబ్బంది, అధికారులు, బిజెపి నాయకులు జెఎన్.వెంకట్, సుఖేందర్‌గౌడ్, సదాశివ్, బట్టు జకరయ్య, బత్తుల శ్రీనివాస్, బాలు, రణధీర్, రాజ్, తదితరులు పాల్గొన్నారు.



**మండలంలో...**

మండలంలోని వెంపేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ వీధుల్లో నినాదాలతో శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరంఅంబేద్కర్ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నీ కార్యక్రమంలో మాజీ సెకండ్ క్లాస్ మోజిస్ట్రేట్ దయ్య రాజారాం, భారతీయ యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు దయ్య రఘువీర్, వెంపేట్ గ్రామ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, గొడిసెల రాము, మాల కుల సంఘ నాయకులు మగ్గిడి నర్సయ్య, శ్రీనివాస్, అనిల్, వెంకటేష్, దినేష్, వంశీ, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

భారత రాజ్యాంగ దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని బర్దిపూర్ గ్రామంలో సర్పంచ్ సాగర్, పలు గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామ పంచాయితీ ఆవరణలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ సంఘం, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ సంఘ నాయకులు, గ్రామాస్థులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

భారత రాజ్యాంగ దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని రేగుంటలో ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్, అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో, సంగెం శ్రీరాంపూర్‌లో అల్ ఇండియా యూత్ మండల ఉపాధ్యక్షుడు జంగం దినేష్‌ల ఆధ్వర్యంలో, పలు గ్రామాల్లో గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, యూత్ సభ్యులు, అంబేద్కర్ సంఘ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై క్షేత్ర పర్యటన

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని పలువురు రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. ఈ మేరకు నాబార్డ్ సహకారంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో గుమ్లాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులను 25 మందిని టిఎస్ అయిల్ పేడ్ అప్పారావుపేట దమ్మయ్యగూడ మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఆశ్వరావుపేట మండలంలోని నారావారిగూడెంలో టిఎస్ ఆయిల్‌ఫిట్ సెంట్రల్ నర్సరీని సందర్శించారు. దీనితోపాటు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులతో వారి క్షేత్రాన్ని సందర్శించారు. అయిల్ పంప్ పంట సాగువిధానాలను, ప్రాసెసింగ్ తో పాటు విలువ ఆదారిత ఉత్పత్తుల తయారి విధానాన్ని టిఎస్ ఆయిల్ పేడ్ డిప్యూటి మేనేజర్ నాగబాబు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లిసంపత్ కుమార్, జనవికాస ప్రతినిధి రాజు, గుమ్లాపూర్ ఎపిఒ రైతులు యం రాజేందర్, వైబాపురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆనందం, కె. హనుమత్‌తో పాటు గుమ్లాపూర్ సిఇఒ శ్రీనివాస్, మహిళా రైతులు మాలతి వసంత, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్ర సభను విజయవంతం చేయాలి

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ**

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ బిజేపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రజా సమస్యలను తెల్సుకునేందుకు ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్రను చేపడుతున్నారని ఈ యాత్రను విజయవంతం చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ అన్నారు. ఈ యాత్ర ఈ నెల 28న ఉదయం 11 గంటలకు వై జంక్షన్ పార్థీ బైపాస్ రోడ్డు బైంసా టౌన్‌లో ప్రారంభయాత్రకు ముఖ్య అథితులుగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్ హాజరై ప్రారంభిస్తారని బిజేపి జిల్ల ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ తెలిపారు. ఈ యాత్ర 20 రోజుల వరకు కొనసాగుతుందని అన్నారు. డిసెంబర్ 17న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో సంగ్రామ యాత్ర ముగుస్తుందనిఅన్నారు. కావున బిజేపి నాయకులు అభిమానులు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## దుప్పట్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆద్వర్యంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ సమత దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్బంగా, 320 జి గవర్నర్ రిక్కల నారాయణ రెడ్డి జన్మదినం సందర్బంగా వృద్దులకు దుప్పట్లను పంపిణి చేశారు. వృద్దులు చలికి ఇబ్బందులు పడుతున్నరని సామాజిక సేవా దృక్పథంతో వారికి దుప్పట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అద్యక్షులు నలుమాచు సుధాకర్, కోర్ టీం సభ్యులు కొల్లూరి ఆనందం, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ వల్లాల క్రిష్ణహరి, పెద్ది లక్ష్మికాంతం, కొల్లూరి జితేందర్, సభ్యులు రాజేష్‌పవార్ పాల్గోన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కొడిమ్యాల ప్రభాత వార్త:




కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం. సంజీవ్ మాట్లాడుతూ అనేక సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, మతాల కలయిక అయిన భారత దేశానికి రాజ్యాంగం రూపొందించడం ఒక సవాలు వంటిదన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ దాన్ని స్వీకరించి మహోన్నతునిగా నిలిచారన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడంలో విద్యార్థులు ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. పి. తిరుపతి, అధ్యాపకులు ఇందు నర్సయ్య, బాలకృష్ణరెడ్డి, జయపాల్‌రెడ్డి, భాస్కర్, సుమన్, అనిల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పొల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. గ్రామా బివృద్ధి కమిటి ఆధ్వర్యంలో సుమారు రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎంపిపి జాజాల భీమేశ్వరితో కలిసి విడిసి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగరాజు, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాదం సురేష్, లక్ష్మినారాయణ, వీర ప్రవీన్, సభ్యులు రాములు, రహీం, రాజేష్, లక్ష్మణ్, గంట శివ, రంజిత్, రవీంధర్‌గౌడ్, మారంపల్లి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు గురించి ప్రచారం చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

18సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు గురించి ప్రచారం చేయాలని తహసీల్దార్ రవీంధర్ బిఎల్ఓలకు సూచించారు. శనివారం ఆయన బిఎల్ఓలతో మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఎవరైనా ఓటర్లని పొరపాటుగా ఉన్నచో సవరించాలని, గ్రామాల నుండి వెళ్ళిపోయిన వారిని తొలగించాలని తెలిపారు. ఆయన వెంట బూత్ లెవల్ అధికారులు శ్రీనివాస్, శ్రీలత, లక్ష్మి, కృష్ణవేణిలున్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

**-మెట్‌పల్లి ఫస్ట్ క్లాస్‌మెట్ మెజిస్ట్రేట్ వినిల్‌కుమార్**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరును తీసుకరావాలని మెట్‌పల్లి ఫస్ట్ క్లాస్‌మెట్ మెజిస్ట్రేట్ వినిల్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవం, న్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జీవితంలో గెలిచిన వాళ్ళందరూ ఒకప్పుడు ఓడిన వాళ్ళేనని గెలపు ఆనందాన్నిస్తే ఓటమి అనుభవంను ఇస్తుందన్నారు. జీవితంలో చేసే ఒకచిన్న తప్పే పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని గుర్తుకు చేశారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్‌కు మంచి బాటలు వేసుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం శాలువతో మెట్‌పల్లి ఫస్ట్ క్లాస్‌మెట్ మెజిస్ట్రేట్ వినిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవ్, న్యాయవాదులు కంతి మోహన్‌రెడ్డి, కోటగిరి వెంకటస్వామి, లింబాద్రి, వెంకటనర్సయ్య, జెడి సుమన్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఓటర్ నమోదు కార్యక్రమంలో యువత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని సిరిపూర్ గ్రామంలో కేంద్ర ఎన్నికల సహకార సంఘం ఆదేశాల మేరకు సర్పంచ్ భూక్యగోవింద్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఆదార్ కార్డు, టెన్త్ మెమో, 2ఫోటోస్ తీసుకవచ్చి తమ ఓటుహక్కును నమోదు చేయించుకోవాలని కోరారు. కాగా గ్రామ యువత స్వచ్ఛందంగా ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీంధర్, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ మహిపాల్, బిఎల్ఓలు రమేష్, లత, లక్ష్మి, విఆర్ఎ, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల వ్యవహారంలో అటవీశాఖ అధికారులను అడ్డుకుంటే చర్యలు

**- మంథని సిఐ సతీష్**

మంథని రూరల్ - ప్రభాతవార్త

అటవీశాఖకు సంబంధించిన భూములను పోడుభూములుగా ఆ క్రమించుకున్న వాటి వ్యవహారాల్లో అటవీశాఖవారు విచారణ జరిపే సమయంలో ఎవరైన అడ్డుకుంటే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మంథని సిఐ సతీష్ తెలిపారు. శనివారం మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట గ్రామ శివారులోని అటవీప్రాంతంలోని చెట్లను కొంతమంది నరికి పోడు వ్యవసాయం చేసుకోవాటానికి ప్రయత్నిస్తున్నారని ఎఫ్ఆర్వో శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో ఆయన తన సిబ్బందితో కలసి అక్కడి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో



ఆయన మాట్లాడుతూ అటవీప్రాంతానికి చెందిన చెట్లను నరకటం చట్టపరంగా నేరమని ఏలాంటి అనుమతి లేకుండా అటవీప్రాంతంలోనికి చొరబడి చెట్లను నరకటంతో పాటు సాగుచేసుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో అక్కడికి అటవీశాఖ అధికారులు వచ్చిన సమయంలో వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామశివారులోని అటవీప్రాంతంలో చెట్లు నరికిన వారి వివరాలు సేకరించారు. పోడు భూములకు సంబంధించిన ఏలాంటి సమస్యలు ఉన్నను గ్రామస్థులను కాని రెవెన్యూ అధికారుల ను ఫారెస్టు అదికారులను సంప్రదించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో శ్రీనివాస్,, మంథని ఎస్సైలు వెంకటేశ్వర్, రాణివర్మ, ముత్తారం ఎస్సై రాములుతో పాటు 30మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## 18సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

**- తాహసీల్దార్ బండి ప్రకాశ్**

మంథని - ప్రభాతవార్త




18సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ తెలిపారు. సె ్షషల్ సమ్మరి రివిజన్ 2023లో భాగంగా నూతన ఓటు నమోదు బిఎల్ఓల ఆధ్వర్యలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కే ంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఓటు నమోదు కార్యకమాన్ని ఏవిధంగా చేయాలని వారికి తగిన సూచనలు అందించారు. అదేవిధంగా ఎన్ఆర్ఐల ఓటు నమోదు గురించి వివరించారు. ఓటు హక్కు అనేది ప్రతిఒక్కరి రైట్ అన్నారు. దీనిలో భాగంగానే 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గతంలో ఓటును పొందలేని వారు కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ రాజిరెడ్డి ఉన్నారు.

## ఘనంగా భారత రాజ్యంగా దినోత్సవ వేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో భారత రాజ్యంగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్, లంబాడిలా ఐక్యవేధిక జిల్లా అధ్యక్షుడు బానోతు నరేస్, నాయకులు నాగండ్ల భూమేష్, పారేళ్ల రాజు,గొర్రె సుధాకర్, మోహన్, మారుతి, ప్రవీణ్, అక్షయ్‌లు ఉన్నారు.

## బిసి జనగన ప్రకారం రిజ్వరేషన్ కల్పించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :



దేశ వ్యాప్తంగా బిసి జనగణన జరిపి జనాబా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి అంకని బాను డిమాండ్ చేశారు.శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో భాను మాట్లాడుతూ జనగణన జరపకుండా బిసి వర్గాలకు అందిల్సిన అర్థిక రాజకీయ,సామాజిక రంగాలలో పొందాల్సిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని పేర్కొన్నారు.బిసి ఎస్సి ఎస్టి మైనార్టి వర్గాలకు చెందిన మేదవులు,విద్యావంతులు, రాజ్యాంగ పరమైన హక్కులకై సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి, మండల స్థాయి,రాష్ట్ర స్థాయిలో బహుజన సమాజ్‌వాది పార్టీ జరిపి ఉద్యమంలో అన్ని వర్గాల ఏకమై పోరాడానికి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి లింగంపల్లి మధుకర్,ప్రేమ్ కుమార్, భాను, రాజశేఖర్,తదితరులున్నారు.

## పోడు భూముల పై దళితుల ఆందోళన

**-మరిమడ్లలో రాస్తారోకో**

కోనరావుపేట,ప్రభాతవార్త



తాము సాగు చేసుకున్న భూమిలో అటవీ అధికారులు మొక్కలు నాటి, తమకు భూములు లేకుండా చేశారని దళిత మహిళలు రాస్తారోకో చేసిన సంఘటన కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా కొండం చెరువు వద్ద భూములను చదును చేసుకోని పంటలు సాగు చేశామన్నారు. వాటిని అటవీ అధికారులు వచ్చి పంటలను ధ్వంసం చేసి, మొక్కలను నాటారని అన్నారు. పలుమార్లు ఆ భూములు మాకు ఇవ్వాలనీ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా తమను బెదిరింపులకు పాల్పడతూ అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. ఇప్పుడు గ్రామ సభల పేరిట కాలయాపన చేస్తున్నారని, తమకు అన్యాయం చేసేందుకు అధికారులు గ్రామ సభలు పెడుతున్నారని అన్నారు.తమకు న్యాయం చేసే వరకు తమ నిరసన కార్యక్రమాలు చేపడతమన్నారు. పోడు భూములు సాగు చేసుకున్న తమకే పట్టాలు ఇవ్వాలనీ లేని పక్షంలో అత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ ఆందోళనలో దళిత మహిళలు ఉన్నారు.

## 18ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కలిగి ఉండాలి

రామగిరి, నవంబర్26, ప్రభాతవార్త



18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కొరకు దరఖాస్తు చేసుకొని ఓటు హక్కును పొందాలని కల్వచర్ల గ్రామా సర్పంచ్ గంట పద్మ శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని గ్రామా పంచాయితీ కార్యలయంలో ఏర్పాటు చేసిన ఓటు నమోదు కేంద్రాన్ని అమె ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కొరకు దరఖాస్తు చేసుకొని ఓటు హక్కును పొందడం తమ బాధ్యతని అన్నారు. అనంతరం గ్రామంలోని 18ఏళ్లు నిండిన యువతీ, యువకులతో ఓటు హక్కును కొరకు దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు దొడ్డిపేట కనుకయ్య, తాటి స్వప్న, రాజు, దేవిక తదితరులున్నారు.

## ఉపాధ్యాయిల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

కేజిబివి పాఠశాల ఉపాధ్యాయల సమస్యలను పరిష్కరించాలని




టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేందర్ రెడ్డిడిమాండ్ చేశారు.శనివారం కలెక్టరేట్ ఎదుట కేజిబివి ఉపాధ్యాయిలు సమస్యల పరిష్కరంకు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి బోదన సిబ్బంది రెగ్యులర్ ఉపాధ్యాయిలుగా గుర్తించాలని అన్నారు.సుప్రంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.పిల్లల సంరక్షణా సెలువులు,హిస్టరెక్టమీ సెలువులు కల్పింస్తు,సర్వీసు నిబందనాలు కల్పించాలని అన్నారు.ఉపాధ్యాయిలను రాత్రి విధుల నుండి తొలగించి వారి స్థానంలో నియమించాలని అన్నారు.ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు జారీ చేయాలని అన్నారు.సినియార్టి నిర్ధారించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.కళాశాలలను అప్ గ్రెడ్ చేసిన చోట తక్షమే అదనపు సిబ్బందిని ,తరగతుల గదులను నిర్మించాలని అన్నారు.ప్రయోగశాల నిర్వహణ కొరకు సహాయకులను నియమించాలని అన్నారు.రైస్ బ్యాగ్‌లను నేరుగా పాఠశాలకు చేర్చాలని అన్నారు.బదీలలు నిర్వహించాలని అన్నారు.పార్ట్‌టైం ఉద్యోగులను ఫుల్‌టైం ఉద్యోగులుగా గుర్తించి వేతనాన్ని పెంచాలని అన్నారు.కేజిబివిలలో నీటి సమస్య విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరచాలని అన్నారు. శ్రమ దోపిడి గురి అవుతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే కేజిబివి ఉపాద్యాయిల సేవలను క్రమబద్దికరించాలని అన్నారు. కేజిబివి యుఆర్ఎస్ ఉపాధ్యాయికు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేజిబివి కన్వీనర్లు కొడం పుష్పలత, పురుషోత్తం, అంజయ్య, వాసుదేవరావు, భాస్కర్, మాలతి, జలజ, త్రివేణి, తిరుమాలత, శ్రీలత, వనిత, రజిత, పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే అకృత్యాలపై పోరాడాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అకృత్యాలపై మహిళలలో చైతన్యం తీసుకువచ్చి పోరాడాలని ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెలుగు దీప్తి మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళలపై వివక్షపై మహిళా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ధారబోయిన నర్సింగ్‌యాదవ్,సఖి కేంద్రం సభ్యురాలు




స్వప్న,ఐసిడిసి సూపర్వైజర్ సీసీలు పాల్గొన్నారు.

# ప్రకృతి వనాలకు తాళాలు తీసిన అధికారులు

## వార్త కథనానికి స్పందన

**- అందుబాటులోకి వచ్చిన పల్లె ప్రకృతి వనాలు**

**- ఆహ్లాదం అందించేందుకు సిద్ధం చేసిన అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పల్లెలో ప్రజలకు పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదానికి అందించేందుకు అధికారులు సిద్ధం చేశారు. గత కొంతకాలంగా అందుబాటులో లేకుండా వాటి నిర్వహణ గాలికొదలడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో వాటిని చేసేది ఏమి లేక అధికారులు తాళాలు వేశారు. ఆహ్లాదాన్ని అందించే పల్లె ప్రకృతి వనాలు ప్రజలకు అమడదూరం నిలిచాయి. దీంతో ఈ నెల 18న ప్రకృతి వనాలకు తాళాలలు అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు ప్రకృతి వనాలకు తాళాలు తీసి, వాటిలో ఉన్న పిచ్చి మొక్కలు, గడ్డి తీయించి,ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా ట్రాక్‌ను సైతం సిద్ధం చేశారు.సుద్దాలలో




పంచాయతీ కార్యదర్శి అభిలాష్ వనంను శుద్ధి చేయించి, ప్రజలకు అందుబాటలోకి వచ్చేలా ఏర్పాట్లు పూర్తి చేశారు.





# తూలుతూ.. తోలుతూ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతిరోజు 80 నుంచి 100 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తామని తెలిపారు. ఇందులో రెండు నుంచి ముగ్గురు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరుకుతున్నారని అలాగే లైసెన్స్ లేనివారు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చస్తుంటారని వారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. గత నెల అక్టోబర్‌లో 388 అన్ని వాహనాలను కలిపి 'ఇ-చలాన్లు' జరిమానాలే రూ.1 లక్ష 40 వేల రూపాయలు పైగా వసూలు అయ్యాయని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు తెలిపారు. అంటే పరిస్థితి ఎట్లా ఉందో అర్థం చేసుకోవచ్చు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న సంఘటనలు క్రమంగా పెరుగుతున్నాయి. సరిగ్గా నడవలేని పరిస్థితుల్లో తమ వాహనాలు నడపడం ప్రమాదకరం, అయినా వారు తాగి వాహనాలను నడిపిస్తూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడుతున్నారు.

**ప్రమాదాలకు గురవుతున్నారు..:** తనిఖీల్లో 30 మిల్లీ గ్రాములు అయితే అంత పెద్దగా అభ్యంతరం ఉండదు. అదే ఒకవేళ అంతకు మించి



మద్యం సేవించి మోటార్ వాహనం నడిపితే చట్టంలోని సెక్షన్ 185 ప్రకారం కేసు నమోదు చేసేందుకు పోలీసులకు ఆస్కారం ఉంది. శివారు పట్టణ దాబాల్లో, మద్యపాన నిషేధం విధించినప్పటికీ కొన్నిచోట్ల గుట్టుచప్పుడు కాకుండా మద్యాన్ని మద్యం ప్రియులకు సరఫరా చేస్తూనే ఉన్నారు. జనసంచారం లేని మైదానాలు, శివారులు ప్రాంతాలు, నిరుపయోగంగా ఉన్న భవనాలు తాగుబోతులకు అడ్డాగా మారాయి. జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డులో రాత్రివేళలో ఆరుబయట తాగేస్తున్నారు. లే అవుట్ల కోసం ఏర్పాటు చేస్తున్న వెంచర్లను చాలామంది మద్యపానానికి ఉపయోగించ ుకుంటున్నారు. యువకులు మితిమీరిన మద్యం తాగి వాహనాలను నడుపుతుండడం ఆందోళనకు గురిచేస్తుంది. స్వీయ నియంత్రణ లేని పరిస్థితుల్లో వాహనాలను నియంత్రించలేక మద్యం ప్రియులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది.



**మద్యం ప్రియులకు జైలు శిక్షకు అవకాశం...:** మద్యం తాగి పట్టుబడితే ఎంతో కొంత చెల్లించో లేక ఎవరి సిఫారసుతో అక్కడి నుంచి బయటపడే అవకాశం వారికి ఇప్పుడు లేదు. పక్కా ఆధారాలతో పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నారు. న్యాయస్థానాలు సైతం ఈ విషయంపై సీరియస్‌గా దృష్టిసారిస్తున్నాయి. మద్యం పరిమితి సందర్భానుసారంగా జరిమానా విధించడం ఆ కేసు తీవ్రత ఆధారంగా జైలు శిక్ష కూడా వారికి విధిస్తున్నాయి.

# భారత రాజ్యాంగం ఎంతో ఉన్నతమైనది

**- మంథని జూనియర్ సివిల్ జడ్జి మాదాని శ్రీధర్**

**ముత్తారం, ప్రభాతవార్త:** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన భారత రాజ్యాంగం ఎంతో ఉన్నతమైనదని మంథని జూనియర్ సివిల్ జడ్జి మాదాని శ్రీధర్ అన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని దరియాపూర్ ఆదర్శ జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరై మంథని జూనియర్ సివిల్ జడ్జి మాదాని శ్రీధర్, సివిల్ అడిషనల్ జూనియర్ జడ్జి ఎం.స్వాతి గౌడ్ మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ సాహెబ్ అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ప్రపంచ దేశాల్లో కెల్లా భారత రాజ్యాంగ చాలా గొప్పదని, అందులో పొందు పరిచిన షెడ్యూల్స్, ఆర్టికల్స్‌ను ప్రతీ ఒక్క విద్యార్థి చదివి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. దేశంలో అన్ని రకాల వర్గాల వారు స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగంలో అనేక చట్టాలను పొందుపరచడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా




ప్రతీ ఒక్కరూ వారి హక్కులను తెలుసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవిఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు రఘోత్తమ్ రెడ్డి, సీనియర్ న్యాయవాది చంద్రశేఖర్, న్యాయవాదులు కిలిశెట్టి సదన్ కుమార్, ఆర్ల నాగరాజు, శశిభూషణ్ కాచే, ముత్తారం ఎస్ఐ బేతి రాములు, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గోవింద రావు, విద్యా కమిటీ చైర్మన్ మల్యాల దేవేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం న్యాయ మూర్తులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. తదనంతరం వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

# వంద శాతం పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు జాబితాను వంద శాతం పారదర్శకంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక మార్కెట్ యార్డు పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు వివరాలు నమోదు చేసేందుకు అనుసరిస్తున్న విధి విధానాలు, గరుడ యాప్ వివరాలు, తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు నమోదు కోసం జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో నవంబర్ 26, 27, డిసెంబర్ 3, 4 తేదీలలో శిబిరాలను ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, పెద్దపల్లి తహశీల్దార్ సుధాకర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధించిన అధికారులు తదితరులున్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా అడుగులు వేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాజ్యాంగ స్ఫూర్తి సాధన దిశగా మనమంతా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగాన్ని సంబంధించిన ప్రతిజ్ఞను అందరితో కలెక్టర్ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు బొంకూరి శంకర్, కలెక్టరేట్ ఎఓ కేవై ప్రసాద్, జిల్లా అధికారులు, సూపరింటెండెంట్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# క్రమశిక్షణ, నిబద్ధతతో పోలీసులు పని చేయాలి

**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీసులు పని చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో గోదావరిఖని సబ్ డివిజన్ సివిల్ పోలీస్, ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు. పరేడ్‌కు సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శనలను పరిశీలించారు. తదనంతరం ఎస్ఆర్ఎల్ డయగ్నోస్టిక్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో పోలీసు అధికారులకు, సిబ్బందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి సిహెచ్.రూపేష్, డిసిపి అడ్మిన్ అఖిల్ మహాజన్, గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, ట్రాఫిక్ ఎసిపి బాలరాజు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, రామగుండం సిఐ లక్ష్మినారాయణ, గోదావరిఖని టూటౌన్ సిఐ వేణుగోపాల్, ఆర్ఐలు శ్రీధర్, విష్ణు ప్రసాద్, ఎస్ఐ, ఆర్ఎస్ఐ, డాక్టర్స్ ఎం.నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, స్వామి, రమేష్, రమ్య, రాకేష్, నిరంజన్ తదితరులున్నారు.



# ఇంటింటికెళ్లి ఓటర్ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలి

- 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల పోలింగ్ కేంద్రాల బూతు స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి 2023 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరిని గుర్తించి కొత్త ఓటర్‌గా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి జి.రవి ఆదేశించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ-2023 కార్యక్రమంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్, జగిత్యాల రూరల్‌లో కల్లెడ గ్రామం బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ గ్రామం ధర్మపురి మండలంలోని నేరెళ్ల కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను, జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాను, జాబితాలో చేపట్టిన సవరణలు, రిజిస్టర్లను ,ఓటర్ నమోదుకై, కొత్తగా వచ్చిన ధరఖాస్తులను పరిశీలించారు. చనిపోయిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించడంలో జాగ్రత్తగా పరిశీలించాలని అలాగే ఈఆర్ఓ వ్యక్తిగతంగా పరిశీలించిన తర్వాతే ఏదైనా పేరును జాబితా నుండి తొలగించాలని చెప్పారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి 2023 జనవరి 01 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండే ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని ఆదేశించారు. ఈ విషయంలో



మున్సిపాలిటీలో శానిటేషన్ వాహనాల ద్వారా పెద్ద ఎత్తున కొత్త ఓటర్ల నమోదుపై ప్రచారం కల్పించాలని చెప్పారు. అలాగే మున్సిపల్ వార్డు అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేసి ఇళ్లిళ్లు తిరిగి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ నమోదుకు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాధురి, జగిత్యాల, ధర్మపురి, బుగ్గారం ఎమ్మార్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ3 ఏరియాలో భద్రతపై సమీక్షా



**రామగిరి, నవంబర్26, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో భద్రతపై జీయం తన్నీరు వెంకటేశ్వరరావుతో చీఫ్ సెక్యూరిటీ అధికారి బి.హనుమంతరావు శనివారం చర్చించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో గల ఆస్తుల రక్షణతో (భద్రత) పాటు వివిధ ప్రదేశాల్లోని ప్రధాన గేట్ (చెక్‌పోస్టు)ల వద్ద సెక్యూరిటీ నిర్వహణపై చర్చించారు. అనంతరం సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మీనారాయణతో కలిసి ఏరియాలోని ఓసిపి1,2, సిహెచ్‌పిల్లోని డీజిల్ బంక్ చెక్ పోస్టుతో పాటు, తదితర ప్రదేశాల్లో ఉన్న ప్రధాన గేట్ (చెక్‌పోస్టు)లను సందర్శించి ప్రతి క్షణం సింగరేణి ఆస్తులను కాపాడటంలో రక్షణ నిర్వహణ లోపం జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జూనియర్ ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్, తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్‌తరహా వైద్య సేవలు

- జడ్పీ ఛైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందుతున్నాయని జడ్పీ ఛైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభోత్సవంలో భాగంగా హైదరాబాద్ నుండి హరీష్ రావు, హోంమినిస్టర్ మహ్మద్ అలీ వర్చువల్ కాన్ఫరెన్స్ లో జడ్పీ ఛైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరయ్యారు. అనంతరం టిపా స్కాన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా సేవలు అందుతున్నాయని అన్నారు. సిటి స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్, 2డి, ఎకో, పీటల్ డాప్లర్, ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్, మొబైల్ ఎక్స్‌రే, వెంటిలేటర్స్, నియోనాటల్, అప్తాలిక్ మైక్రోస్కోప్, టిపా స్కాన్, వర్టికల్ ఆటో క్లేవ్ మిషన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గ్రామంలో అధునాతన వైద్య సదుపాయాలు అందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం సంక్షేమ ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్, ఆసుపత్రి సూపరిండెంట్ మురళీధర్ రావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిసెంట్ బీఈడీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎన్‌టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌కుమార్



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** క్రిసెంట్ బీఈడీ కళాశాలపై తక్షణమే విచారణ జరిపించి, తగిన చర్యలు తీసుకోవాలని నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్‌టిఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్సిటీలో చోటు చేసుకుంటోన్న అక్రమాలపై కూడా త్వరలో రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు స్పష్టం చేశారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉన్నత విద్యా మండలి నిబంధనలు గాలికి వదిలేసి నిబంధనలకు పాటించని, వసతులు లేని ప్రైవేట్ కళాశాలకు అనుమతులు ఇస్తూ కొంత మంది యూనివర్సిటీ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారని ఆరోపించారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో కళాశాల అనుమతుల కోసం ముడుపులు చెల్లిస్తే తప్ప ఇక్కడ పని జరగదని, ముడుపులు అందించిన వారి కళాశాలల్లో ఎన్ని అవకతవకలు జరిగినా చూసిచూడనట్లు వదిలేస్తారని పేర్కొన్నారు. పెద్దపల్లిలోని క్రిసెంట్ బీఈడీ కళాశాల వ్యవహరిస్తోన్న తీరే దీనికి ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. తప్పుడు పత్రాలతో కళాశాలను కొనసాగిస్తున్నారని తాను ఇది వరకే ఫిర్యాదు చేసినప్పటికీ ఇంత వరకు యూనివర్సిటీ అధికారులు చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, కళాశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతుండడం దురదృష్టకరమన్నారు. గతంలో కరీంనగర్ లోని క్రిసెంట్ బీఈడీ కళాశాలలో విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారని, ఈ నేపధ్యంలో అప్పటి విసి, రిజిస్ట్రార్‌లు ఆ కళాశాలను సీజ్ చేసినట్లు ఈ సంధర్భంగా ఆయన గుర్తు చేశారు. పెద్దపల్లిలోని క్రిసెంట్ కళాశాల యాజమాన్యం కూడా ప్రస్తుతం అదే పద్దతితో కొనసాగుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఇలాంటి కళాశాలలో విద్యార్థులు చేరి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

**విచారణ పూర్తయింది: ఎస్‌యూ విసి మల్లేష్**

క్రిసెంట్ బీఈడి కళాశాలపై పలు ఫిర్యాదులు అందడంతో జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ వేసి విచారణ చేపట్టాం. కమిటీ విచారణ పూర్తయింది. కమిటీ అందించిన వివరాలను లీగల్ ఒపినియన్ కోసం పంపించడం జరిగింది. లీగల్ ఒపినియన్ రాగానే నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కి (ఎన్‌సిఇ), కమిటీ అందించిన వివరాలను పంపిస్తాం. ఎన్‌సిఇ సూచించిన ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. యూనివర్సిటీలో ఎటువంటి అవకతవకలకు చోటు లేదు. ఉన్నత విద్యా మండలి నిబంధనలను శాతవాహన యూనివర్సిటి (ఎస్‌యూ) పరిధిలో పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నాం.

## రాజ్యాంగంతో దేశంలో అందరికి ప్రాథమిక హక్కులు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాల లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరచాలని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనసంతా రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించాలని అధికారులు అన్నారు.



అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వామనమూర్తి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మల్లయ్య, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, దినేష్, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టిల్లో కార్మికులకు కనీస వసతులు తప్పనిసరి

- బాలకార్మికులకు విద్యాభ్యాసం, ప్రతివారం వైద్య పరీక్షలు నిర్వహించాలి : డిసిపి రూపేష్

**రామగిరి, నవంబర్26, ప్రభాతవార్త:** బతుకుదెరువు కొరకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇటుకబట్టిల్లో పని చేస్తున్న వలస కార్మికులకు కనీస వసతులతో పాటు బాల కార్మికులకు విద్యాభ్యాసం కల్పించడంతో పాటు ప్రతివారం వైద్య పరీక్షలు నిర్వహించాలని పెద్దపల్లి డిసిపి రూపేష్ (ఐపిఎస్) సూచించారు. వివరాల్లోకి వెళ్ళితే శనివారం రామగిరి మండల పరిధిలోని ఇటుకబట్టిల వ్యాపారులతో, సంబంధిత సూపర్‌వైజర్లతో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైకేకే రవిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సమావేశంలో పెద్దపల్లి డిసిపి రూపేష్ ఐపిఎస్ మాట్లాడుతూ మండలంలోని మండలంలోని ఇటుకబట్టిల్లో ఉపాధి పొందడంకు ఆయా రాష్ట్రాల నుంచి కుటుంబంతో వచ్చి అనేక మంది కార్మికులు పని చేస్తున్నారని. వారికి కార్మిక చట్టాల ప్రకారం వసతులు తప్పకుండా కల్పించాల్సిన బాధ్యత యజమానులపై ఉన్నదని గుర్తు చేశారు. అదే విధంగా ఇటీవలే జిలాల్లోని వివిధ ఇటుకబట్టిల్లో పర్యటించిన క్రమంలో పలు బట్టిల్లో చిన్న పిల్లలు చిన్నచిన్న పనులు చేస్తూ కనిపించడం జరిగిందని, మైనర్లకు విద్యాను అందించాలే తప్పా ఎట్టి పరిస్థితుల్లో చిన్న చితుకా పనులు చేప్పవద్దన్నారు. ఏ బట్టిల్లోనైనా బాల కార్మికులతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి బట్టిల్లో ఉన్న బాల కార్మికులకు విద్యాభ్యాసం అందించడంలో భాగంగా ఆయ బట్టిల్లో తరగతి గదులను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను నియమించు కోవాలన్నారు. అదే విధంగా ఓ తరగతిలో టీవితో పాటు చిన్నపిల్లలు నిత్యం తరగతి గదిలో విద్యాను అభ్యాసించడంకు అలవాటు పడే విదంగా



చిన్నపిల్లల జోకులు (రైమ్స్) టీవిల్లో ప్రచురించి పిల్లలను నిత్యం ఆనందపరుస్తూ బట్టిలో నిర్వహించే పాఠశాలకు అలవాటు చేయాలన్నారు. అదే విధంగా బట్టిల్లోని కార్మికుల సౌకర్యార్థం ప్రతివారం వైద్యా పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించలన్నారు. ఆయా ఇటుకబట్టిల్లో కార్మికులకు, బాలకార్మికులకు ఇప్పటికే కొంత వరకు వసతులతో పాటు విద్యా, వైద్యం అందుతున్నప్పటికీ మిగిలిన అన్ని బట్టిల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, మంథని సీఐ గడిగొప్పుల సతీష్, గోదావరిఖని టూ టౌన్ సీఐ వేణుగోపాల్, మంథని, కమాన్‌పూర్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై మస్తాన్, మండలంలోని ఇటుకబట్టి వ్యాపారులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించిన జడ్పీ చైర్మన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నిర్వహించారు. సమావేశం ప్రారంభమై 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. శనివారంజడ్పీ కార్యాలయంలో 1, 2, 4, 7వ స్థాయి సంఘాల సమావేశాలను చేపట్టారు. ఫైనాన్స్ ప్లానింగ్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, గనుల అభివృద్ధి, పనుల సంబంధిత అంశాలపై జడ్పీ చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి జరుగుతున్న పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, ఈఈ పంచాయతీ రాజ్ ముని రాజు, జడ్పిటిసిలు బండారి రామ్మూర్తి, ఆముల నారాయణ, బొద్దుల లక్ష్మి నర్సయ్య, వంగల తిరుపతి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దివాకర్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.



# ఏడు పదుల వయసులోను వాకింగ్ మరవని వైద్యుడు...

**- మనిషి కనీసం ఇరవై నిమిషాలైనా నడవాలి : చింతోజు రాజారాం**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సుమారు ముప్పై సంవత్సరాలకు పైగా ప్రజలకు వైద్య సేవలందిస్తూ నిరంతర శ్రామికుడిగా ఏడు పదుల వయసులోను ప్రతిరోజు వాకింగ్ చేస్తూ యువతకు స్ఫూర్తినిస్తున్నారు. వానాకాలం అయినా ఎండాకాలం, చలికాలం అయినా క్రమం తప్పకుండా ప్రతిరోజు ఉదయం నడకను మాత్రం మరువరు. వారిని వాకింగ్‌లో వార్త దినపత్రిక విలేఖరి పల కరించగా నడక గూర్చి పలు విషయాలు తెలియజేశారు. మనిషి జీవితంలో నడక ఎంతో ప్రాముఖ్యమైనదని రోజులో కనీసం ఇరవై నిమిషాలు నడకకు కేటాయిస్తే రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని అన్నారు. నడక వల్ల గుండెకు ఎంతో మేలు కలుగుతుందని చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా కాపాడుకోవచ్చని, మానసిక ప్రశాంతత కలగడం వల్ల హైబీపీ, షుగర్ దరిచేరకుండా ఉంటుందని, ఒకవేళ హైబీపీ, షుగర్ ఉన్నవారు వాకింగ్ చేయడం వల్ల వాటిని నియంత్రణలో ఉంచవచ్చని అన్నారు. నేటి యువత బద్ధకంతో ఉబకాయులుగా తయారవుతున్నారని అది ప్రమాదానికి సంకేతం కావున చిన్నా పెద్దా తేడా లేకుండా వయస్సుతో నిమిత్తం లేకుండా రోజు ఉదయం కనీసం ఇరవై నిమిషాల పాటు నడవాలని అన్నారు.

**స్నేహితులతో నడక ఎంతో మంచిది**
**- డాక్టర్ చింతోజు రాజారాం**

నేను ఇన్నేళ్ళుగా వాకింగ్ స్నేహితులు లేకుండా ఎప్పుడూ చేయలేదు. వయస్సు పెరిగాక నడక సమయంలో ప్రక్కనే స్నేహితులు ఉంటే వారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ నడుస్తుంటే శరీరానికి అలసట తెలియదు. మనసు తేలిక పడుతుంది. ఉదయం నుండి రాత్రి వరకు పేషెంట్లతో కాలం గడిపే నాకు ఉదయం స్నేహితులతో నడిచే నడక ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. ప్రజలంతా రోజు తప్పనిసరిగా వాకింగ్ అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చింతోజు రాజారాం కోరారు.



# జ్ఞానదీప్ హైస్కూల్లో ఘనంగా రెడ్ డే వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్లో రెడ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులను ధరించి రెడ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు



పాటలతో పలువురిని అలరింపజేశారు. కేక్ కట్ చేసి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ హాజరై విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కోరారు. అనంతరం అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సి జార్జ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రిన్సి జార్జ్, ఏవో జి.పద్మావతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను శనివారం బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు కోరుట్ల రమేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక ప్రసిద్ధ సామాజిక సంస్కర్త, రాజకీయవేత్త న్యాయవాది, భారత రాజ్యాంగ పితామహుడు అని కొనియాడారు. 22 కమిటీలను ఏడు ఉప కమిటీలను ఏర్పాటు చేసి 1947 ఆగస్టు 29న అంబేద్కర్ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేశారన్నారు. మొత్తంగా 2011 నెలలు 18 రోజుల పాటు హిందీ ఇంగ్లీష్‌లో కాపీలను తయారు చేశారని దీనిపై రాజ్యాంగ పరిషత్‌లో 115 రోజులు చర్చించి 2,473 సవరణలతో 1949 నవంబర్ 26న ఆమోదించారన్నారు. మొత్తం 25 భాగాలుగా 448 ఆర్టికల్స్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ప్రవేశికలో ప్రారంభమైన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక విధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, న్యాయవ్యవస్థ, ఎలక్షన్ కమిషన్, వివిధ సంస్థల యొక్క విధివిధానాలు రూపొందించబడ్డాయన్నారు. ప్రజలకు ఏవిధంగా ఉపయోగకరం భారత రాజ్యాంగం మన దేశానికి అత్యున్నత చట్టం 1995 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తర్వాత స్వాతంత్ర భారత సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగ అవతరించింది. దేశ పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ సమానత్వం అందుబాటులోకి వచ్చాయని, భారత పౌరులకు ప్రాథమిక హక్కులు వెనుకబడిన తరగతుల గురించి ప్రజల సంక్షేమం కొరకు ఆదేశిక సూత్రాలను అమల్లోకి వచ్చాయని, భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అధికారులు బాధ్యతలు వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలి, తెలంగాణ రావడానికి ముఖ్య కారణం రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణను సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉపాధ్యక్షులు పసుల రవీందర్, కోశాధికారి ముదిగంపల్లి బాబు, బీఎస్పీ సీనియర్ నాయకులు చంద్రగిరి లక్ష్మణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా ఏఎంసి చైర్మన్ కొండ రమేష్‌గౌడ్

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన అందె నడిపి పోచయ్య కుటుంబాన్ని బొప్పాపూర్ ఏఎంసి చైర్మన్ కొండ రమేష్‌గౌడ్ పరామర్శించి



ఆపదలో అండగా నిలిచి తనవంతు సాయంగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు 3 వేల నగదు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు కొండ రమేష్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగల ప్రకాష్‌గౌడ్, కొండ దేవయ్యగౌడ్, సద్దాం, అందె సురేష్, అందె బాలయ్య, బొల్లి లింగం, అందె దేవరాజు, దాసరి సతీష్, దేవయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అభ్యర్థుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణం సాయిరక్షా రెస్టారెంట్ పక్కన పోలీసు ఉద్యోగాల కోసం అభ్యర్థులకు గ్రౌండ్‌లో ఉచితంగా అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని శనివారం వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి ప్రతీక్ సిహాగ్ సందర్శించారు. ప్రస్తుతం 150 మంది అభ్యర్థులు పోలీసు ఉద్యోగాల కోసం కఠోర శిక్షణ పొందుతున్నారు. ఈ మేరకు శనివారం జడ్జి ప్రతీక్ సిహాగ్ శిక్షణా శిబిరాన్ని సందర్శించి అభ్యర్థులతో మాట్లాడారు. ఈవెంట్స్, ఎగ్జామ్స్ గురించి పలు సూచనలు చేశారు. ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని అనవసర విషయాలు వదిలిపెట్టి ఉద్యోగం సాధించే వరకు శ్రమించాలని అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈ శిక్షణలో పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్లు, లాంగ్ జంప్, షాట్‌పుట్ నందు అభ్యర్థుల సామర్థ్యాన్ని పర్యవేక్షించారు. యువతీ యువకులతో కలిసి ఈవెంట్స్‌లో పాల్గొన్నారు. అనంతరం శిబిరాన్ని కొనసాగిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని యువతకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. అనంతరం శిక్షణ అభ్యర్థులకు పండ్లు, కోడిగుడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కమలేష్, మునిందర్, కుమార్, సురేష్, ప్రభాకర్, హైదర్, శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రుద్రంగి అమ్మాయి ఎంపిక

**రుద్రంగి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గాజె అక్షయ రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 27వ తేదీ నుంచి 30 వరకు వేములవాడలో జరగనున్న స్వర్గీయ చెన్నమనేని రాజేశ్వర్‌రావు శతజయంతి సందర్భంగా వాలీబాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంగం మహేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ అధ్యక్షులు వేణు కిషన్‌రావు, గిన్నె లక్ష్మణ , సీనియర్ క్రీడాకారులు గాజుల వేణు, దేవయ్య, శ్రీకుమార్ రాందాస్, కరుణ వత్తుల చందు, దయ్యాల శ్రీనివాస్, దయ్యాల నారాయణ అభినందించారు.



# మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు...

**- ఉపాధిహామీ కూలీల పొట్ట కొట్టకండి రియాల్టర్ల కడుపు నింపకండి**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ముస్తాబాద్ పట్టణంలో పోతుగల్, మొర్రాయిపల్లె గ్రామాలను విలీనం చేసి ముస్తాబాద్‌ను మున్సిపాలిటీ చేస్తారనే విషయం ఆ నోటా ఈ నోటా విస్తృతంగా ప్రచారం జరగడంతో స్పందించిన పోతుగల్ గ్రామస్తులు ఉపాధిహామీ కూలీలు వారి గ్రామం నుండి గ్రామపంచాయతీ ముద్దు మున్సిపాలిటీ వద్దు, ఉపాధిహామీ కూలీల పొట్టకొట్టకండి రియాల్టర్ల కడుపు నింపకండి అనే నినాదాలతో కలిగిన ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీగా తరలివచ్చి మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ ముందు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేసి ముస్తాబాద్‌ను మున్సిపాలిటీ చేసే ఆలోచన ఉంటే విరమించుకోవాలని నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళి ఇంచార్జి తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వీరికి ముస్తాబాద్ మండల బీజేపీ పార్టీ నాయకులు మద్దతు తెలుపుతూ ర్యాలీలో ధర్నాలో పాల్గొన్నారు. ఇప్పటికైనా ముస్తాబాద్‌ను మున్సిపాలిటీ చేసే ఆలోచనను విరమించుకోవాలని లేదంటే భవిష్యత్తులో మూడు గ్రామాల ప్రజల మద్దతు కూడగట్టి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బిజెపి నాయకులు హెచ్చరించారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శీనన్న స్ఫూర్తి తోటి జర్నలిస్టులకు బాసట

### -- అనారోగ్యానికి గురైన జర్నలిస్ట్‌కు రూ. 5వేల ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త: టియుడబ్ల్యూజే (ఐజేయు) జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్ జర్నలిస్ట్ మిత్రుడు ఉదయ్ అనారోగ్యానికి గురికాగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గీసా ఉదయ్ కుమార్ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న జమ్మికుంట ప్రెస్‌క్లబ్ (ఐజేయు) అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్ రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించి తోటి సహచర జర్నలిస్ట్‌లకు బాసటగా నిలిచారు. ఆయన స్ఫూర్తిని తోటి జర్నలిస్ట్ మిత్రులు పునికి పుచ్చుకుని వారికి తోచిన సహాయాన్ని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్‌కు అందజేస్తున్నారు. స్పైనల్ కార్డుకు గడ్డ కావడంతో నడువలేని స్థితికి చేరుకున్నాడు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడు. రూ. 3 లక్షలు ఖర్చు పెట్టిన ఫలితం లేకుండా పోయింది. ఆపరేషన్ చేస్తే కాళ్ళు, చేతులు పడిపోతాయని వైద్యులు చెప్పారు. ఆయుర్వేదం మందులు మూడు నెలలు వాడితే లేచి నడువ గలిగాడు. ప్రతి నెల 50వేల ఖర్చు కావడంతో మందులు మధ్యలో మానేశాడు. దీంతో మళ్ళీ మంచం పట్టాడు. ఎవరైన దాతలు ఉంటే ముందుకు వచ్చి ఆదుకోవాలని ఉదయ్ కోరాడు. నర్సిని శీనన్న స్ఫూర్తి సేవ దృక్పథాన్ని తోటి జర్నలిస్ట్ మిత్రులు ఆదర్శంగా తీసుకుని వారికి తోచిన సహాయాన్ని శీనన్న ద్వారా అందజేసి ఉదయ్‌కి ఆసరగా నిలుస్తున్నారు. తోటి జర్నలిస్ట్ మిత్రులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శీనన్న కు హాట్సాఫ్ చెప్పాల్సిందే.



## సిపి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్

జమ్మికుంట, ప్రభాత వార్త: కరీంనగర్ సిపి సత్యనారాయణ గౌడ్‌ను జమ్మికుంట మున్సిపాలిటీ 6వ



వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సిపి సత్యనారాయణ గౌడ్ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంజాల అనిల్ గౌడ్, మార్క స్వరాజ్ గౌడ్, పాత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జమ్మికుంట, ప్రభాత వార్త: భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ దళితా మోర్చా అధ్యక్షులు శనిగరపు రవి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... భారతదేశం ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోందని దీన్నే సంవిధాన్ దివాస్ అని కూడా అంటారని తెలిపారు. 1949 నవంబర్ 26న భారత దేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్య్ర దినోత్సవం, జనవరి 26న గణతంత్ర్య దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవం కొత్తది కావడంతో దీనికి అంతగా ప్రాముఖ్యం లభించలేదు. కొత్తగా ప్రారంభం 2015 నవంబర్ 19 న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగా దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ ఈ ప్రకటన చేశారు. 2021 లో అంబేద్కర్ 131వ జయంతి జరిగింది. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటికి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులు మోతే స్వామి, జిల్లా ఎస్‌సి మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, శనిగరపు రవి, ఇల్లందుల శ్రీనివాస్, ప్రైవేటు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయ్, కనుమల్ల లక్ష్మి, మోతే సులోచన తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ సిపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఐ కె. రామచంద్ర రావు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: కరీంనగర్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ గౌడ్‌కు జమ్మికుంట



పట్టణ సిఐ కె. రామచంద్ర రావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో కమీషనర్ వి. సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచంద్రరావు మాట్లాడుతూ.... భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అలాగే వారి పరిపాలన ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న యువతీ, యువకులకు ఉచిత నిమ్మరసం, మొలకలు, పండ్లు అందజేశారు. రాజ్యాంగం పుస్తకాన్ని అభ్యర్థులకు చూపించి రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినం సందర్భంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకోవాలని అన్నారు. ఈ పర్వదినం నాడు అందరికి భారత రాజ్యాంగం గొప్పతనాన్ని స్వేచ్ఛ, సమానత్వ హక్కుల గురించి తెలిపారు. ప్రతి కాంపిటీటివ్ పరీక్షల్లో రాజ్యాంగంపై కనీసం రెండు మూడు ప్రశ్నలు వస్తాయని తెలిపారు. యువత నుండి ముసలి వారి వరకు చేయూత ద్వారా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు, యువకులు స్వచ్ఛంద సంస్థలను నడపటానికి ప్రోత్సాహించాలని కోరారు. గత 2019 నుండి ప్రారంభించి 2021లో రిజిస్ట్రేషన్ చేసుకుని నేటి వరకు వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ నేటి వరకు కొనసాగించామని, మాస్కులు కుట్టి హుజురాబాద్ నియోజకవర్గంలోని పోలీస్, వైద్య, మున్సిపల్ శాఖలకు ఉచితంగా మాస్కులు అందించడం ద్వారా అప్పటి కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా సంస్థ సెక్రటరీ భాను అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. మీరు కూడా రాబోయే రోజుల్లో రాజ్యాంగం ద్వారా నిర్మితమైన శాఖల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అభ్యర్థులను ఈ రాజ్యాంగ అవతరణ దినోత్సవం నాడు ఫౌండేషన్ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు, కోచ్ అశోక్, రాము, అభ్యర్థులు రాకేష్, విజయ్, రమ్య, అక్షిత, శ్వేత, విప్లవ్ పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఆర్థికాభివృద్ధి

మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా అధిక లాభాలు సమకూరు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని మల్యాల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎనుగందుల మంజుల రైతులకు సూచించారు. శనివారం మండలంలోని మేడంపల్లి గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఇతర పంటల విధంగా కాకుండా ఎటువంటి కోతుల బెడద లేకుండా ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకమని ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు ప్రోత్సాహం కలిగిస్తున్నందున రైతులు ఆయిల్ ఫామ్ సాగు ముందకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రౌతు గంగా మహేశ్వరి, ఎంపిటిసి ముదిగంటి అనిత రాజు, రైతులు కొండల్ రెడ్డి, వినయ్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఫార్మసీ వారోత్సవాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న 61 జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా ట్రెడిషనల్ డే నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల సంప్రదాయాలు ఉట్టి పడేలా వస్త్రధారణ చేసుకుని ఆయా సంప్రదాయ వంటకాలను ప్రదర్శించి అందిరిని అలరించాయి. వారోత్సవాల్లో భాగంగా నృత్య పోటీలు నిర్వహించారు. ఇందులో వివిధ కళాశాలల నుండి 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాగేశ్వరి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఇలాంటి కల్చరల్ ప్రోగ్రాం చేయడం వల్ల విద్యార్థులు ఎంతో మానసిక ఉల్లాసంతో పాటు సామాజిక విజ్ఞానం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ వెలికితీయవచ్చని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్, డైరెక్టర్లు వి. వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ యం. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దళితబంధు,డబుల్ బెడ్‌రూమ్ దళారులకు ఎలాంటి ముడుపులు చెల్లించొద్దు

**- బీరు సీసాలు అమ్ముకొనే వల్ల వద్ద నుంచి రూ. 60వేలు వసూలు**

**-ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన బాధితుడు**

బోథ్, (ప్రభాతవార్త):

మండలంలోని శుక్రవారం సాయినగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మిరియాల సాయన్న అనే వ్యక్తికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసింది. కాగా నిర్మాణం చేపట్టాల్సిన సదరు కాంట్రాక్టర్ ఒక్కో ఇల్లు నిర్మాణానికి ఒక్క లక్ష నుంచి రూపాయలు ఇస్తేనే గృహ నిర్మాణ పనులు చేపడుతాం. లేకుంటే లేదు అన్నట్లుగా వ్యాపారం చేస్తున్నారు. అయితే బోథ్ సాయినగర్‌కి చెందిన మిరియాల సాయన్న అనే వ్యక్తి అంత మొత్తం ఇచ్చుకోలేక రూ.60వేలు కాంట్రాక్టర్‌కి ఇచ్చి పనులు కొనసాగించాలని బాధితులు కోరారు. మిగితా మొత్తం ఇచ్చే వరకు పనులు జరగవు అన్నట్లుగా నారాయణరెడ్డి వ్యవహరించారు. ఇటీవలే కొడుకును కోల్పోయి తీవ్ర దు:ఖంలో ఉన్న మిరియాల సాయన్న మనస్తాపానికి గురై శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి బోథ్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. కుటుంబ సభ్యులను విచారించారు.ఈవిషయం తెలుసుకున్న స్థానిక టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ బృందం వారిని కలిశారు. ఇలాంటి ప్రయత్నాలు చేయవద్దని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని చెప్పారు. ఈసందర్భంగా ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు, బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి వారి జీవితాలలో ఆనందం సంతోషం చూడడమే లక్ష్యమన్నారు.ఇలాంటి అవినీతిపరులను ముఖ్యమంత్రి, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు సరైన న్యాయం జరిగేలా చూస్తామన్నారు. నిజ నిర్ధారణలు తేలిన తర్వాత పార్టీ నుంచి పదవి నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వెనకాడమని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచులు సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

సిరికొండ,(ప్రభాతవార్త):

సమాజంలో మార్పును తేవడానికి యువత సామాజిక సేవలో ముందుండాలని టీపీసీసీ సభ్యులు ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండలంలోని సోంపల్లి గ్రామంలో 24 అవర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుమల హాస్పిటల్ సాయంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోన్‌పల్లి గ్రామానికి చెందిన ప్రజలు భారీగా ఉచిత కంటి పరీక్షలను చేయించుకున్నారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ల అద్దాలను 24 హావర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు విశ్వబోధి, తిరుమల హాస్పిటల్ డాక్టర్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 24 హావర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్యకాంత్, బోథ్ ఎంపీటీసీ మహేందర్, ఇచ్చోడ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామస్తులు మాదవ్ పటేల్, తథాగత్, వేణు, ప్రసాద్, పంకజ్,యువకులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం ఖడ్గం లాంటిది...

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

భారత రాజ్యాంగం ఖడ్గం లాంటిదని బ్లూ బీమ్ యూత్ నాయకులు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో 73వ రాజ్యాంగ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.భాజ భజంత్రీలతో గ్రామ వీధులలో జై బీమ్ జై భారత రాజ్యాంగం అనే నినాదాలతో ఒరేత్తించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. సర్పంచ్ కరుణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ మాట్లాడారు. ఇంత స్వేచ్ఛగా జీవిస్తూ ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన భారత రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకంలో కలపాలని కోరారు. తలమడుగు పాఠశాలలో రాజ్యాంగం గురించి వ్యాసరచన పోటీలు , స్పీచ్‌లు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేవారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకరెడ్డి, ఎంపీటీసీ చంటి, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, వినోద్‌రెడ్డి, మురళీధర్, ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమేందర్ శేఖర్, ఆశన్న, ప్రసాద్, సురేష్, సతీష్, అఖిలేష్, రాజు, సందీప్, జైపాల్, గంగన్న, బాపన్న, బక్కన్న, రామన్న, బన్నీ, వినయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## మరోసారి ఇలా చేస్తే సహించేదే లేదు..

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాదిగ సంక్షేమ సంఘ భవనానికి నియమించుకున్నటువంటి స్థలంలో కొంత మంది గుండాలు రెండు రోజుల కిందట బ్లూ కలర్‌లో ఉన్న స్తంభాలను వైట్ కలర్‌గా మార్చి సంక్షేమ సంఘం పేరు రాసినటువంటి ఫ్లెక్సీని చించేసి ఆక్రమించుకోవడానికి కొంత మంది భూకబ్జాదారులు చూస్తున్నారని, ఇటువంటి పనులు చేసిన వారిని పట్టుకొని శిక్షించాలని శనివారం మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజన్న మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో 72/ 1/8 సర్వే నెంబర్ల గల భూమి మాకు కేటాయించారు. ఆ స్థలాన్ని కొంత మంది దుండగులు లాక్కోవడానికి చూస్తున్నారన్నారు. గతంలో కూడా ఈ స్థలాన్ని కాజేయడానికి కళ్లెం భూమారెడ్డి అనే వ్యక్తి ట్రాక్టర్‌తో దున్నించడంతో దీనిపై మా సంఘం సభ్యులు నిలదీశారు. దీంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. వీటిని కూడా దృష్టిలో పెట్టుకొని సంబంధిత పోలీసు శాఖ వారు విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు రాజన్న, సెక్రటరీ నాగన్న, ఉపాధ్యక్షులు ప్రవీణ్ , నక్కరాందాస్, ప్రేమేందర్, అశోక్, శివకుమార్,గంగన్న పాల్గొన్నారు.




## ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

డిసెంబర్ 9న ఇంద్రవెల్లిలో ఆదివాసీల అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభకు ఆదివాసీలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గొడం గణేష్ అన్నారు. శనివారం తలమడుగు మండల కేంద్రంలోని బహిరంగ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్, తలమడుగు సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, సైతెమ్ సూర్యభాను, తుడుందెబ్బ మండల కమిటీ జంగాల పోచన్న, నానేశ్వర్, మండల కమిటీ గోడం బుజెంగరావు, పెందూర్ జైతు పటేల్, ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, ఆత్రం తెలంగరావు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## జూనియర్ కళాశాలను సందర్శించిన డీఐఈఓ

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

తలమడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం డీఐఈఓ



రవీందర్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అధ్యాపకుల బోధన సూచనలు, పుస్తకం, అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. రాబోయే వార్షిక పరీక్షలను ఉద్దేశించి విద్యార్థులకు తగు సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో లెక్చరర్లు రమేశ్, లింగన్న, మహేష్, సూర్యకాంత్, రమాదేవి, కృష్ణ, సురేష్, హైమద్, దశరథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి రాజ్యాంగం ఆత్మలాంటిది : బలరాం జాదవ్

ఆదిలాబాద్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ



దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగ ఆవశ్యకతను, హక్కులను, బాధ్యతలు తెలుసుకొని భావి భారత పౌరులుగా భారతమాత బిడ్డలుగా పేరు సంపాదించాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాదవ్ గణేష్ కుమార్, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి బీమా ప్రతి ఒక్కరూ చేసుకోవాలి

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

తలమడుగు మండలంలోని కోసాయి గ్రామంలో తపాలా శాఖ మేళాను నిర్వహించారు. తపాలా శాఖ వివిధ ఖాతాలు, బీమా విశిష్టతను వివరిస్తూ శనివారం సావాపూర్ గ్రామంలో మేళా నిర్వహించారు. ఇందులో భాగంఆ ఇంటింటా తిరుగుతూ గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపాల ఇన్స్‌పెక్టర్ సుజీత్, గ్రామ సర్పంచ్ గోపాల్, బ్రాంచి పోస్టుమాస్టర్‌లు శ్రీనివాస్, మల్లేష్, పోతన్న, రమేశ్, వికాస్‌రెడ్డి, దీపక్ పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## ఎంపీపీఎస్ చింతగూడ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పంపిణి

*కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త) :*
కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ పాఠశాల చింతగూడలో విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కోయవాగు గ్రామానికి చెందిన మెకర్తి విజయ్ కుమార్ లాస్య దంపతుల కూతురు మని వేదాన్వి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో కేక్‌కట్‌చ్ చేశారు. విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం, స్వీట్లు అందజేశారు. ప్రతీ నెల 25వ తేదీన ఒక్క రోజు విద్యార్థులకు అల్పాహారం అందిస్తామని విజయ్‌కుమార్ లాస్యలు తెలిపారు. దీంతో సత్యసాయి ట్రస్టు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. సత్యసాయి ఈ కార్యక్రమంలో చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సభ్యులు మల్లేశం, మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాగమణి, భాగ్య, లక్ష్మి, స్రవంతి, కవిత, ఎస్‌ఎంసి చైర్మన్ సొనెలే రవీందర్, వాసుదేవ్, కుటుంబ సభ్యులు మణి వైష్ణవి, రాజేష్‌కుమార్, గ్రామస్థులు రవీందర్, అక్షయ్, దేవ, రమేష్, వినయ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు



## జీవో నెం.317ను రద్దుచేయాలి

**... ఆదివాసి టీచర్స్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్**

*సిర్పూర్(టి),(ప్రభాతవార్త) :*
జీవో నెం.317ను రద్దుచేసి ఉపాధ్యాయుల స్థానికత ఆధారంగా బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం సిర్పూర్ (టి)లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీఏ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.3ను చట్టం చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో , కేజీబివిలలో పనిచేస్తున్న సీఆర్‌టి, పిజి సీఆర్‌టిలకు సమాన పనికి సమాన వేతనం కల్పించి అందరికి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి అసోసియేషన్ జిల్లా నాయకులు కొర్వెత నారాయణ, పద్మజ, జమున, నాగమణి పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు మంచి లబ్ధి

**... జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎంఏ నదీం**

*జైనూర్,(ప్రభాతవార్త) :*
రైతులు ఆయిల్ ఫామ్ సాగుపైన దృష్టిసారించాలని, దీంతో మంచి లబ్ధి పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారి ఎంఏ నదీం అన్నారు. శుక్రవారం మండలంలోని మార్లవాయి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై రాయితీ కల్పిస్తుందన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలు సాగు చేయవచ్చని అన్నారు. ఒక్కో మొక్కకు 193 రూపాయల ఖరీదు కాగా రైతు కేవలం మొక్కకు 20 రూపాయల చొప్పున చెల్లించాలని, మిగితా డబ్బులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. బిందు సేద్యంపై ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, ఆదర్శ రైతు బాలాజీ, ఏఈఓ సంకీర్తన, రైతులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*చింతలమానేపల్లి,(ప్రభాతవార్త) :*
వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంతో పాటు రవీంద్రనగర్-1లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ దోకె రాజన్న, ఎంపిపి డుబ్బుల నానయ్య,జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి, డీసీఎంఎస్ చైర్మన్ కొమురం మాంతయ్య, కోఆప్షన్ మెంబర్ నాజీం హుస్సేన్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ టొంబిరె మారుతి,వైస్ ఎంపిపి మనోజిత్ మండల్,సెక్షన్ ఇంచార్జి అమిర్ హుస్సేన్, సీఈఓ రాజేష్, ఏఈఓలు రాజేశ్వర్, స్వేత,ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు



## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలి

*ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :*
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు టీడబ్ల్యూజేఎఫ్ ఎంతగానో కృషిచేస్తుందని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, రాజశేఖర్‌లు పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో స్థానిక జడ్పివైస్‌చైర్‌పర్సన్ కోవలక్ష్మి నివాసంలో టీడ బ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఈనెల 27న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి ఆర్టీసి కళా భవన్‌లో జరిగే టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల భాగంగా జర్నలిస్టు లసమస్యలపై తీర్మాణాలు చేయడంతో పాటు రాష్ట్ర నూతన కమిటిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులు సురేందర్, సతీష్, ఉన్నారు .



## పేదలకు వరం కళ్యాణలక్ష్మి పథకం

*చింతలమానేపల్లి,(ప్రభాతవార్త) :*
పేదలకు కళ్యాణలక్ష్మి పథకం వరమని జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో



శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు 73 చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ దోకె రాజన్న, ఎంపిపి డుబ్బుల నానయ్య, జడ్పిటిసి డుబ్బుల శ్రీదేవి,తహసీల్దార్ మస్కూర్ అలి, డీసీఎంఎస్ చైర్మన్ కొమురం మాంతయ్య, కోఆప్షన్ మెంబర్ నాజీం హుస్సేన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ టొంబిరె మారుతి, వైస్ ఎంపిపి మనోజిత్ మండల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

*చింతలమానేపల్లి,(ప్రభాతవార్త) :*
చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు భీంకరి నారాయణకు శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని స్వగ్రామం కర్జెల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో బైక్‌పై నుండి ఒక్కసారిగా అదుపు తప్పి కింద పడి పోవడంతో స్థానికులు గమనించి ప్రథమ చికిత్స కోసం రవీంద్రనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు కాగజ్‌నగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



## పోడుభూముల గ్రామసభ

*దహెగాం,(ప్రభాతవార్త) :*
దహెగాం మండల ఐనం గ్రామ పంచాయతీ పరిధిలోని పోలంపల్లి గ్రామంలో శుక్రవారం పోడు భూముల గ్రామసభ నిర్వహించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హిదారుల ఫారంలను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఫారాలకు అవసరమైన జిరాక్స్‌లను అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐనం సర్పంచ్ జయందర్, ఎంపిటిసి శంకర్,పంచాయతీ కార్యదర్శులు రాజేష్, రోహిదాస్,ఎఫ్ఆర్‌సి కమిటి సభ్యులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# అటవీశాఖ అధికారులకు పూర్తి భద్రత కల్పిస్తాం

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :




కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులకు పూర్తి భద్రత కల్పిస్తామని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ భరోసా కల్పించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అటవీశాఖ జిల్లా అధికారి దినేష్‌కుమార్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పోడు భూముల సర్వే గురించి సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుశాఖ నుంచి పూర్తిస్తాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదే విధంగా ఎల్లవేళలా పోలీసుశాఖ అటవీశాఖ అధికారులకు భద్రత కల్పించడానికి ముందుంటుందని తెలిపారు. విధి నిర్వహణలో గ్రామాలకు ఇతర సంబంధిత కార్యక్రమాలకు వెళ్లినప్పుడు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏఎస్పి ఏఆర్ భీంరావు, డీఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, ఎఫ్‌డిఓ విజయ్‌కుమార్, జిల్లాలోని పోలీస్ అధికారులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి**

జైనూర్,(ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల బలోపేతానికి ఎనలేని కృషిచేస్తుందని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ పాఠశాల ప్రహరి, విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి 36 లక్షల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్‌తో పాఠశాలలో నెలకుని ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరకు ఉందని తెలుసుకుని, సమస్య పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, ఎంపిపి కుమ్ర తిరుమల, మండల కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్‌ఖాన్, ఎంపిడివో ప్రభుదయ, సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్, పాఠశాల చైర్మన్ షేక్‌మౌలా, నాయకులు ఆజ్జులాల, అహ్మద్‌ఖాన్, షేక్ అబ్బు, హైదర్ తదితరులు ఉన్నారు.

# మహనీయుడి అడుగుజాడల్లో నడవాలి

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

దహెగాం,(ప్రభాతవార్త :



మహనీయుడి అడుగుజాడల్లో అందరూ పడవాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. దహెగాం మండల కేంద్రంలోని మేయిన్ మార్కెట్‌లో శనివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సభలో మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ వంటి ఎంతో మంది మేధావుల కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జడ్పిటిసి రామారావు, దహెగాం సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఎంపిటిసి రావర్తి జయలక్ష్మి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, కొటాల ఎంపిపి విశ్వనాథ్, బుద్ధ గురువులు, అంబేద్కర్ కమిటి సభ్యులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుని గుర్తుచేశారు. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందిన సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నట్లు గుర్తుచేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో విధుల పట్ల అంకితభావంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి (ఏఆర్) భీంరావు, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, డిపిఒ కార్యాలయ ఏఒ భక్తప్రహ్లాద్, సీఐ రాణాప్రతాప్, ఆర్ఐ భరత్‌భూషన్, ఎస్‌ఐలు రమేష్, గంగన్న, డీపిఒ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వాంకిడి,(ప్రభాతవార్త :



73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ హెచ్ 143 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికతో ప్రతిజ్ఞ చేశారు. జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు దిలిప్ కుమార్ రాజ్యాంగ విశిష్ఠతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రహీత్ పాషా, నాయకులు షఫిక్, మినేష్, చేతన్, రాంబాబు, మాజీ ఎంపిటిసి గొల్ల, టీఆర్ఎస్ నాయకుడు దీపక్ ముండే, మండల యువకుడు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ ఒక్క పౌరుడి బాధ్యత

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త :



ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని దేశాన్ని ఏకతాటిపై నడిపించే గొప్ప భారత రాజ్యాంగం అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజే జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ ఒక్క పౌరుడి బాధ్యత ని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వేణుగోపాల్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తిరుమలచారి, జిల్లా అక్రిడేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణం రాజు, జిల్లా జాయింట్ సెక్రటరి అబ్దుల్ హన్నన్, సంఘం నాయకులు గందం శ్రీనివాస్, జాడే రాందాస్, పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# బస్‌పాసు మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :

ఆసిఫాబాద్ ఆర్టీసి డిపో పరిధిలో దివ్యాంగులకు బస్‌పాసుల జారీ కోసం ప్రత్యేక మేళాను నిర్వహిస్తున్నట్లు ఆర్టీసి రీజనల్‌మేనేజర్ సుధాపరిమల ఒక ప్రకటనలో తెలిపారు. డీఆర్‌డీఓ అధికార సహకారంతో ఈనెల 28న కెరమెరి, 29న రెబ్బెన,డిసెంబర్ 1న జైనూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ ప్రత్యేక మెళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు తమ సదరం సర్టిఫికెట్ (ఒరిజినల్, జిరాక్స్), ఆధార్ కార్డు, జిరాక్స్‌తో పాటు సేవా రూ. 50 చెల్లించి బస్‌పాస్ పొందవచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పెంచికల్‌పేట్,(ప్రభాతవార్త :




మహిళల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని, షీటీంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండి సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు పెంచికల్‌పేట్ మండలంలోని కేజీబీవి, జడ్పిఎస్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న పాతదారి ఉండేలా చూడాలి

జైనూర్,(ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయం, ఆశ్రమ పాఠశాల మధ్య గతంలోంచి ఉన్న దారిని ఉండాలని సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, పటేల్ ఆత్రం రాములు కోరారు. శనివారం మండల కేంద్రంలోని సోనుపటేల్‌గూడలో నిర్మించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఐకేపి కార్యాలయం కూడా పట్టాభూమి ఉండగా విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఐకేపి కార్యాలయం, ఆశ్రమ పాఠశాల మధ్య వెనుక ఉన్న పొలాల రైతుల కోసం దారి ఉండేదన్నారు. చేనుల్లో పశువులు వస్తున్నాయని ముందు భాగం నుండి ప్రహరి నిర్మించుటకు అనుమతించామన్నారు. రైతులు ఇప్పటి వరకు ఐకేపి ప్రధాన గేటు నుండి వెనుకకు వెళ్లేవారని, ఈ మధ్య కాలంలో అప్పుడప్పుడు గేటుకు తాళం ఉండడంతో ఇబ్బందులు అవుతున్నాయన్నారు. దీంతో గతంలో ఉన్నదారి కొనసాగించాలని కోరారు. దీంతో ఇటు కార్యాలయానికి అటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరుగవన్నారు. ఈ సమావేశంలో మండల మహిళ సమాఖ్య కోశాధికారి సుమిత్ర, తుకారాం, ఆత్రం సుంగు, ఆడ అమృత్, దౌలత్‌రావు, మడావి తులసిరాం, తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగం ప్రతీ పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించింది

### - జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ

*నిర్మల్, ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడు జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ శనివారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, భారత రాజ్యాంగం పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపకల్పన చేసిన రాజ్యాంగం ప్రతీ పౌరునికి జీవించడానికి సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగ సూత్రాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాణంలో డా.బిఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### -జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని శనివారం జిల్లా ఎస్పీ



క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకుని స్మరించుకున్నారు. వందల ఏళ్ల బ్రిటిష్ పాలనలో ఉన్న భారతదేశానికి ఎందరో మహాత్ముల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, స్వాతంత్రం పొందిన మరో రెండేళ్ల కాలం తర్వాత రాజ్యాంగ రూపకల్పన చేయడం జరిగింది. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి ఎంతో మంది మేధావుల కృషి ఉందని పేర్కొన్నారు. అనంతరం విధుల పట్ల అంకితభావంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటామని సిబ్బంది అందరిచే ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారకు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో వెంకట శేఖర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్పీ సిసి వెంకటరమణ, ఆర్ఐలు రమేష్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, ఎస్బి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానీయుడి ఆశయాల సాధనకు కృషిచేయాలి

*జైనూర్,ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పిచైర్ పర్సన్ మాట్లాడుతూ భారత పౌరులందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని మార్లవాయి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి,టీఆర్ఎస్ ఎస్సి సెల్ జిల్లా జాడి రవీందర్, నాయకులు జాడి విజయ్, సతీష్, కిరణ్, ఉన్నారు.

## ఆశా కార్యకర్తలపై వేధింపులు ఆపాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆశా కార్యకర్తలపై పని ఒత్తిడి తగ్గించి, వేధింపులను ఆపాలని ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.గంగామణి అన్నారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలో యూనియన్ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు పనిచేసే ప్రాంతాలలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పనిభారం తగ్గించాలని కోరారు. సంఘం బలోపేతం కొరకు ఆశా కార్యకర్తలు అందరూ ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. అఇకారుల వేధింపులు ఆపాలని, ఆశా కార్యకర్తలకు పదివేల కనీస వేతనం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ఆశా కార్యకర్తలను రెండవ నెంబర్ ఏఎన్ఎంలుగా గుర్తించాలని కోరారు. డెలివరీ సమయంలో సదరు గర్భవతిని హాస్పిటల్‌లో అడ్మిట్ చేసే వరకు ఆశా కార్యకర్తలను ఉంచమని, మూడు రోజులు ఉండాలని వేధించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు నెరవేరడానికి ఆశాలందరూ సంఘటితంగా పోరాడటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పద్మ, స్వరూప, గంగామణి, కవిత, రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోణార్క్ ఎన్‌బిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపుని శనివారం రోజు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి పలువురికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.భీంరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని గజ్జిగూడ, నాగంపేట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రం, వరికోత యంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం కేసిఆర్ అని, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల తలరాతలు మార్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతులు వ్యవసాయం చేయాలంటే వ్యాపారులపై ఆధారపడి అధిక వడ్డీకి తెచ్చి పంటలు వేసుకునే వారని, కేసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి రైతుబంధు, రైతుభీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని దీంతోరైతులు ఇబ్బందులు తొలగిపోయి ఆనందతో కుటుంబ సభ్యులందరూ ఉంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో రైతుల కోసం మరిన్ని పథకాలు ప్రవేశపెడుతూ ముందుకెళ్లే దిశగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఉన్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, ఎంపిపి చీపురుశెట్టి శంకర్, మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక నృత్య పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి

*మందమర్రి టౌన్, ప్రభాతవార్త :*

మందమర్రి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో క్రేజీ స్టార్ డాన్స్ అకాడమీ ప్రోగ్రాం నిర్వాహకులు ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక నృత్య పోటీలలో సబ్ జూనియర్ విభాగంలో సినిమా నృత్యానికి టాలెంట్ డాన్స్ అకాడమీ విద్యార్థి సునార్కర్, ఆరాధ్య అద్భుతమైన నృత్య ప్రదర్శన కనబరిచి జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకోవడం జరిగింది.

## జడ్పిఎస్ఎస్ గజ్జిగూడ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని జడ్పిఎస్ఎస్ గజ్జిగూడ పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి రాజ్యాంగ పీటికను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు పాక శ్రీనివాస్, వారణాసి మనోజ్‌కుమార్, సరస్వతి, విజయరావు, పుండరినాథ్, అన్నపూర్ణ, ఝాన్సి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫేర్

### - సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు,మెమోంటో సత్కారం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణం సమీపంలోని కొండాపూర్ సేయింట్ థామస్ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి పాల్గొన్నారు. స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ 2021-22 సంవత్సరానికి గాను సేయింట్ థామస్ ఉన్నత పాఠశాల రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా 5000 రూపాయల నగదు బహుమతి, సర్టిఫికెట్ మెమోంటోతో సత్కరించారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్‌ఫేర్‌లు ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన 2022 ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మోతుగూడ గ్రామంలో మెడికల్ క్యాంపును ప్రారంభించి మాట్లాడారు. ఈ మెడికల్ క్యాంపు ద్వారా బిపి, షుగర్ పేషంట్‌కు నెలరోజులు సరిపోయే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వృద్ధులకు మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సత్యనారాయణ, సువర్ణ, సూపర్‌వైజర్ శ్యామల, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, మోతుగూడ సర్పంచ్ వినోద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** కుల,మత జాతీ వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక ఆర్ధిక రాజకీయ సమన్వయం అందించడమే భారత రాజ్యాంగ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ భారత రాజ్యంగ దినోత్సవం సందర్భంగా అధికారులు,సిబ్బంది, భారత రాజ్యాంగ పీఠకను ప్రతిజ్ఞన చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, ఏవో గంగయ్య, జిల్లా పౌరసంబందాల అధికారి మామిండ్ల దశరథం, అధికారులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో..:** కాంగ్రెస్ పార్టీ అధ్వర్యయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడులకలను నిర్వహించారు.శనివారం జిల్లా అంబెద్కర్‌చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగుల





సత్యనారయణ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా సత్యనారయణ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాగం అని అంబేద్కర్ గారి నేతృత్యంలో మేదవులు రాసిన భారత రాజ్యాంగం దాదాపు మూడు సంవత్సరాల రోజులు రాజ్యాంగం రాయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,అకునూరి బాల్‌రాజ్, కాముని వనిత, సూర దేవరాజ్, అశోక్, రాజు,నర్సయ్య, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దూరులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు:** మున్సిపల్ పరిదిలోని పెద్దూర్‌లో రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా అంబెద్కర్ విగ్రహానికి వార్డు కౌన్సిలర్ కీర్తి పూల మాలవేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించి 73 సంవత్సరాల పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ అశయ సాదనలో ముందుండాలని అన్నారు.

# దేశ పౌరులందరికి భారత రాజ్యాంగం హక్కులు కల్పించింది





**- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం దేశ పౌరులందరికి సమాన హక్కులు కల్పించిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 73వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అథిదిగా పాల్గొన్నారు.ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి ఏ నియమానికి లోబడి ఉండాలనే అంశాలను భారత రాజ్యాంగం క్లుప్తంగా వివరించిందన్నారు. ప్రతీ వ్యక్తి నిర్వహించే విధులు రాజ్యాంగానికి లోబడి మాత్రమే ఉండలన్నారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ మొదలగు సర్వ మత పవిత్ర గ్రంధాలతో సమానమైన రాజ్యాంగన్ని అందరు పాటించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని లోబడి హక్కులను కాపాడుకుంటు,ఇతురుల హక్కులను గౌరవిస్తూ, జాతి ఐక్యతను చాటి చెప్పెందుకు అందరూ కృషి చేయలని రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్,ఆర్‌డివో ఆనంద్ కుమార్, కలెక్టరేట్ ఏఓ డాక్టర్ నారాయణ స్వామీ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం మొక్కలను పరిశీలించిన అదనపు కలెక్టర్ మకరంద్

**జగిత్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణ,అర్బన్ మండలాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మంద మకరంద్ శనివారం అకాస్మిక తనిఖీ చేశారు.జగిత్యాల పట్టణ,అర్బన్ మండలాల్లో నూతన కలెక్టర్ సముదాయంలో పర్యటించి హరితహారం మొక్కలు తొలగించి,కొత్త మొక్కలు నాటాలని తెలిపారు.బైపాస్ రోడ్డులో గల మీడియన్ ప్లాంట్స్ పరిశీలించి ఇళ్లముందు గల చెత్త తొలగించాలని తెలిపారు.మోతె గ్రామంనందు గ్రౌండ్ ఏరియాను పరిశీలించారు.

# కాచిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించిన డిపివో

**ప్రభాతవార్త,గంగాధర:** గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామాన్ని స్పెషల్ మొబైల్‌యాప్‌లో బాగంగా పంచాయితీరాజ్ అధికారి వీరబుచ్చయ్య శనివారం సందర్శించారు. ఈసందర్బంగా గ్రామంలోని శ్మశానవాటికను, పల్లెప్రకృతి వనాని, ఎక్రిగేషన్‌షడ్డును, నర్సరీని సందర్శించారు. గ్రామంలోని ఒక పారిశుధ్యం, మురికాలువలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ రికార్డులు తనిఖీ చేశారు. గ్రామ అభివృద్ధి కోసం పలు సూచలను సలహాలు ఇచ్చారు. ఎంపివో జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ జోగు లక్ష్మిరాజం పంచాయితీ కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనా ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి 18,సవంత్సరాలు నిండి అర్హులైనా ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలి గ్రామ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం అన్నారు. గ్రామలో ఓటరు నమోదు కార్యక్రమంలో బాగంగా ఆర్ఐ శ్రీనివాస్ ఆద్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.ఈ నెల 26,27 డిశంబర్ 3,4తేదీలలో ఓటరు లిస్టులో ఓటరు



నమోదు చేయబడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో బిల్‌వో గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం ఉంది

**- మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని,ప్రత్యేకమైన స్థానం ఉందని రాష్ట్ర బీసి సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగులా కమలాకర్ తెలిపారు.శనివారం 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని,కరీంనగర్ కోర్ట్ చౌరస్తలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు.ఈ సందర్బంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి,25 రాష్ట్రల్లోని వివిధ ప్రభుత్వాలను కూల్చివేయాలని బిజెపి చూస్తుందని ఆరోపించారు.బిజెపిని ప్రజలు గద్దెదించకపోతే తెలంగాణలోను ఉత్తరాదిన నెలకొన్న పరిస్థితులు పునరావృతం అవుతాయన్నారు.భారత రాజ్యాంగన్ని కాపాడుకోవల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.డా.ఆర్.బీఆర్ అంబేద్కర్ వివిధ దేశల రాజ్యాంగలను క్రోడికరించి,రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల,11 నెలల, 18 రోజుల సమయంలో భారత రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. 1949లో భారత రాజ్యాంగం పార్లమెంటులో ఆమోదం పొంది జనవరి 26,1950 నుంచి అమల్లోకి రావడం జరిగిందన్నారు. అందరికి సమాన హక్కులు,విధులు,ఆదేశ సూత్రలను రాజ్యాంగం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునిల్‌రావు, చల్ల హరిశంకర్, మేడి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్



**పాలకుర్తి, ప్రభాతవార్త:** శనివారం మండలంలో ఏర్పాటు ఓటరు నమోదు కేంద్రాలను డిప్యూటీ కలెక్టర్ నర్సింహమూర్తి శనివారం సందర్శించారు. పాలకుర్తి తహశీల్దార్ వరంధన్‌తో కలిసి పలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బసంతనగర్ తెలుగు మీడియం పాఠశాలలో ఉన్న ఓటరు నమోదు కేంద్రాలు 65, 66ను ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన వారందరిని ఓటరు నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకంగా వారందని గుర్తించి అర్హులందరికి ఓటరు జాబితాలో చేర్చాలని సూచించారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టినటువంటి నాలుగు తేదీలకు అనుగుణంగా ఈ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని నర్సింహమూర్తి బిఎల్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు 18 సంవత్సరాలుగా నిండిన వారు ఓటరు నమోదులో పాల్గొన్నారు.

## టిబి వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా పోషకాహారాన్ని తీసుకోవాలి

**- డిప్యూటీ డిఎంహెచ్వో టిబి ప్రోగ్రాం ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని 24 మంది టిబి వ్యాధి గ్రస్థులకు శనివారం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ సహకారంతో సమకారంతో సమకూర్చిన పోషకాహారాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో టిబి వ్యాధిగ్రస్థులకు వారు పంపిణీ చేశారు.టిబి వ్యాధిగ్రస్థులకు ఉచితంగా పోషకాహాన్ని అందించిన దాత మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్‌ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్థులు మందులు వాడే మందులు క్రమం తప్పకుండా వాడాలన్నారు. పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్,వైద్య సిబ్బంది వినిత్, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, నాయకులు మాదాసి సతీష్, ఎండి మునీర్,మేడి అశోక్, శ్యామ్, వేమారెడ్డి, కాలువ వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

